
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టుకు భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 289 | ది. 25-1-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## రాజకీయాలకు గుడ్ బై... విజయసాయిరెడ్డి సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ,జనవరి 24 (వార్తాప్రభ) :** వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నేడు సంచలన ప్రకటన చేశారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. రేపు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని, అయితే ఏ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు. వేరే పదవులు, ప్రయోజనాలు, డబ్బు ఆశించి రాజీనామా చేయడంలేదని విజయసాయిరెడ్డి ఉద్ఘాటించారు. ఈ నిర్ణయం పూర్తిగా తన వ్యక్తిగతం అని, ఇందులో ఎలాంటి ఒత్తిళ్లు లేవని, తనను ఎవరూ ప్రభావితం చేయలేదని వివరించారు.

# దావోస్ ప్రతిపాదనలు ముందుకు తీసుకువెళ్ళండి

- సీఎం చంద్రబాబు అధికారులకు దశ నిర్దేశం
- దావోస్ చర్చలతో త్వరలో రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సీఈఓలు, ప్రతినిధులు
- పెట్టుబడుల చర్చలు కార్యరూపం దాల్చేలా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సీఎం ఆదేశం



**అమరావతి,జనవరి 24 (వార్తాప్రభ) :** దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టి పెట్టారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకున్న చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీఎంఓ అధికారులతో దావోస్ పర్యటనపై చర్చించారు. మూడు రోజుల పాటు ఆయా కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు, ప్రతినిధులతో వివిధ రంగాల్లో పెట్టుబడులపై జరిపిన చర్చలను అధికారులకు వివరించారు. మౌలిక సదుపాయాలు, మారిటైం హబ్, ఏఐ యూనివర్సిటీ, జీసీసీ, డేటా సెంటర్, ఫుడ్ ప్రాసెసింగ్, కోర్ ఇంజనీరింగ్, తయారీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఈ కామర్స్, ఇన్నోవేషన్, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయా సంస్థల ప్రతినిధులతో జరిపిన చర్చలను అధికారులకు తెలిపి, రానున్న ఆరు నెలల కాలంలో వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సీఈఓలు, ఆయా దేశాల మంత్రుల బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్నాయని, అందుకు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. దిగ్గజ కంపెనీల సీఈఓలతో జరిగిన చర్చలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చి, పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎస్ విజయానంద్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# పీఎంఏవై కింద 20 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

- మెట్రో ఫేజ్ -II ను జేవీగా చేపట్టాలి...
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు రూ.10 వేల కోట్లు కేటాయించండి..
- హైదరాబాద్, వరంగల్ డ్రైనేజీ స్కీంలకు నిధులు ఇవ్వండి..
- కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**హైదరాబాద్,జనవరి 24 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో 8 శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. పీఎంఏవై (యూ)... పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖలపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని... ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-II కింద ఆరు కారిడార్లను గుర్తించామని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇందులో కారిడార్ -IV: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్ - V: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-VI: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-VII: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-VIII: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- IX: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని.. ఇందులో మొదటి అయిదు కారిడార్లకు సంబంధించి (76.4 కి.మీ.) డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఇందుకోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను నోటిఫై చేసిందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్ నగరంలో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు... పీఎం కుసుమ్ కింద లక్ష సౌర పంపులు కేటాయించండి : తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులకు నిరంతరం సాగు నీరు అందించేందుకు వీలుగా పీఎం కుసుమ్ కింద లక్ష సౌర పంపులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి కుసుమ్ -సీ ఎఫ్ఎల్ఎస్ కాంపొనెంట్ కింద 2,500 మెగావాట్లను కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. విద్యుత్ సరఫరా, నెట్‌వర్క్ బలోపేతానికి రూ.488 కోట్ల అంచనా వ్యయంతో 9 ప్రాజెక్టు నివేదికలను కేంద్రానికి సమర్పించామని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం, డిప్యూటీ సీఎం కోరారు. రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీం (ఆర్డీఎస్ఎస్)లో తెలంగాణ డిస్కమ్‌లను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఈసీ) ఇచ్చిన రుణాలకు సంబంధించిన వడ్డీ రేట్లను తగ్గించాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కొత్త పునరుత్పత్తి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి రెండు సంవత్సరాలకు పైగా సమయం పడుతుందని.. అందువల్ల ఆర్‌పీపీవో లక్ష్యాలను చేరుకోలేకపోయినందుకు విధించే జరిమానాలు మాఫీ చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పునరుత్పత్తి విద్యుత్ నిర్వహణ కేంద్రాల అప్‌గ్రేడేషన్‌కు అవసరమయ్యే నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజాసంబంధాలు) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఇక్కడి వాళ్లతో దావోస్‌లో ఒప్పందాలేంటి?: కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,జనవరి 24 (వార్తాప్రభ) :** సీఎం రేవంత్ దావోస్ పర్యటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ విషయమై కిషన్‌రెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడారు.'రాష్ట్రానికి లాభం చేకూరుతుందంటే ఎలాంటి విమర్శలు అవసరం లేదు. తెలంగాణ కంపెనీలనే దావోస్ తీసుకెళ్లి అక్కడ అగ్రిమెంట్ చేసుకోడం ఎంటి..?. నాకు ఏం అర్థం కాలేదు. విదేశాలు,ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రానికి పెట్టుబడి రావాలి. కాగితాలకే ఒప్పందాలు పరిమితం కావొద్దు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు వేరే రాష్ట్రానికి వెళ్లిపోతున్నారు. పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం వేధిస్తోంది. ముందు ఇళ్లు చక్కబెట్టుకోవాలి. కొంతమంది రియల్ ఎస్టేట్ రంగంలో నుంచి బయటికి వద్దామనుకుంటున్నారు.వ్యాపారం చేసుకోవడానికి వేరే రాష్ట్రాలకి తరలిపోతున్నారు. గత ప్రభుత్వం కొందరు వ్యాపారవేత్తలపై పక్షపాతం చూపిస్తే ఈ ప్రభుత్వం వ్యాపారులందరినీ వేధిస్తోంది. అందుకే అనేకమంది పారిశ్రామిక వేత్తలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌కి వెళ్లిపోతున్నారు. వేధింపులు ఆపకుండా ఇతర దేశాలకు వెళ్లి ఒప్పందాలు చేసుకోవడం సరికాదు. కాంగ్రెస్ వేధించని పారిశ్రామికవేత్త లేడు'అని కిషన్‌రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్ దావోస్ పర్యటన ముగించుకుని శుక్రవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. అక్కడ వరల్డ్ ఎకనమిక్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్) సమావేశాల్లో పాల్గొని పలు కంపెనీలతో పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ పెట్టుబడుల ఒప్పందాల్లో తెలంగాణకు చెందిన మేఘా కంపెనీ పెట్టుబడులు కూడా ఉండడం విమర్శలకు దారితీసింది

## అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ

**అమరావతి, జనవరి 24 (వార్తాప్రభ) :** ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని అమరాతి నిర్మాణం పునఃప్రారంభ మయింది. రాజధాని నిర్మాణం పనులను పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తాజాగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. న్యాయపరమైన ఇబ్బందుల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమయిందని తెలిపారు. మంత్రి నారాయణ ఈరోజు రాజధాని ప్రాంతంలో పర్యటించారు. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్పటి వరకు 40 పనులకు టెండర్లను పిలిచామని నారాయణ తెలిపారు. అమరావతిని ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల నిర్మాణానికి నార్మన్ ఫోస్టర్ చేత డిజైన్ చేయించామని వెల్లడించారు.

# ఏ ఒక్క క్లెయిమ్ పెండింగ్ ఉండకూడదు

- ఈ నెలాఖరులోగా శతశాతం పరిష్కారానికి కృషిచేయాలి
- ఇప్పటికే పూర్తయిన 98.82 శాతం క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్
- బాధితులకు చేయూతనివ్వడంలో బీమా సంస్థల కృషి భేష్
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జనవరి 24 (వార్తాప్రభ) :** వరద ప్రభావిత ప్రాంత ప్రజల వాహనాలు, వివిధ ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో బీమా సంస్థలు చూపిన చొరవ ప్రశంసనీయమని.. ఇప్పటికే 98.82 శాతం క్లెయిమ్‌ల పరిష్కారం పూర్తయిందని, మిగిలిన కొద్దిపాటి క్లెయిమ్‌లను కూడా ఈ నెలాఖరులోగా త్వరితగతిన పరిష్కరించాలని బీమా సంస్థలకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బీమా సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బీమా సంస్థల వారీగా నమోదైన క్లెయిమ్‌లు, పరిష్కరించిన క్లెయిమ్‌లు, ఇంకా మిగిలియున్న క్లెయిమ్‌లపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ 12,921 మోటారు వాహనాల క్లెయిమ్‌లు, 3,045 నాన్ మోటారు క్లెయిమ్‌లతో కలిపి మొత్తం 15,966 క్లెయిమ్‌లు రిజిస్టర్ కాగా.. మొత్తంమీద రూ. 148.58 కోట్ల చెల్లింపులతో 98.82 శాతం సెటిల్‌మెంట్ జరిగిందని.. మిగిలిన ఒకశాతం క్లెయిమ్‌ల పరిష్కారంలో ఉన్న అడ్డంకులను తొలగించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఇందుకు ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా బాధితులకు చేయూతనివ్వడంలో బీమా సంస్థలు తొలినుంచీ మంచి సేవలు అందిస్తున్నాయని.. చివరి అడుగు కూడా పూర్తిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# కడప రవాణా శాఖలో కీచక అధికారి పై మంత్రి వేటు..

- బాధిత మహిళలకు అండగా ఉంటాం..మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- రవాణా శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని -ఉద్యోగులకు మంత్రి హితవు.



**అమరావతి,జనవరి 24 (వార్తాప్రభ) :** ఉన్నత అధికారై ఉండి అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతూ మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడటంపై రవాణా శాఖ మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఈ రోజు వార్త పత్రికలలో సదరు అధికారి దుష్ప్రవర్తనపై వచ్చిన వార్త దురదృష్టకరమని తెలుపుతూ, మంత్రి ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సదరు ఉన్నత అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించి కేంద్ర కార్యాలయానికీ సరెండర్ చేశామని, ఒక సీనియర్ అధికారి ద్వారా సమగ్ర విచారణ తక్షణమే చేపట్టి దీనికి కారకులైన ఉన్నత అధికారిపై శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇటువంటి దుష్ప్రవర్తనను ఉపేక్షించేది లేదని తెలిపారు. బాధిత మహిళలకు అండగా నిలిచి భరోసా కల్పిస్తామని మంత్రి తెలిపారు. మరియు రాష్ట్రంలో ఇటువంటి దుస్స ఘటనలు ఎక్కడ తలెత్తినా ప్రభుత్వం దృష్టికి తెలియపరచాలని తెలిపారు. భవిష్యత్ లో మరో అధికారి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటానికి తావు ఇవ్వకుండా చర్యలు ఉంటాయని, అధికార్లు రవాణా శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. బాధితురాలిని ఫోన్ పరామర్శించిన మంత్రి కడప జిల్లా రవాణా అధికారి నుండి లైంగిక వేధింపులకు గురైన మహిళా ఉద్యోగితో ఫోన్ లో మాట్లాడి పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి అండగా ఉంటామని మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే నిందితుడిని పై చర్య ఆదేశాలు ఇచ్చామని, శిక్ష పడేలా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దుష్ప్రవర్తనకు పాల్పడిన అధికారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని భరోసా కల్పించారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏ చిన్న సమస్య వచ్చినా పరిష్కరిస్తాం - ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,జనవరి 24 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టి.ఎన్.జి.ఓ'ఎస్ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ టి.ఎన్.జి.ఓ'ఎస్ కాలనీ లో పర్యటిస్తాని, టి.ఎన్.జి.ఓ'ఎస్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామని,కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చేపట్టి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజ్ వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడాలని అధికారులకు తెలియచేసారు.మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్,నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ రావు,వేణు గోపాల్ రెడ్డి,శ్రీనివాస్,నల్లావుద్దీన్ మరియు టి.ఎన్.జి.ఓ'ఎస్ కాలనీ వాసులు సుధాకర్,సంజీవయ్య, హనుమ,సాయి రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సత్యసాయి జిల్లాలో అక్రమ మైనింగ్ పై జై భీమ్ రావ్ భారత్ పార్టీ పోరాటం..



**విజయవాడ,జనవరి 24 (వార్తాప్రభ) :** శ్రీసత్యసాయి జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఎన్జీటీలో సత్యసాయి జిల్లాకు చెందిన జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు నాగరాజు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో అప్లికేషన్ దాఖలు చేశారు. సత్యసాయి జిల్లాకు చెందిన టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప,వడ్డే నవీన్ కనుసన్నల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపు నాగరాజు హైకోర్టు ప్రముఖ న్యాయవాది, జై భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జడ శ్రావణ్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో వర్చ్యువల్ గా వాదనలు వినిపించారు. జయమంగలి, పెన్నా నది పరివాహక ప్రాంతంలో కోట్ల రూపాయల విలువచేసే ఇసుకను అక్రమార్కులు అక్రమ రవాణా చేస్తున్నారని దీనికి అధికారులు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని జడ శ్రావణ్ వాదనలు వినిపించారు. నది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న డిపార్ట్మెంట్ ఆఫ్ మైన్స్%ఁ%జియాలజీ, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని జడ శ్రావణ్ ఎన్జీటీ దృష్టికి తీసుకు వచ్చారు... టిడిపి%ఁ%జనసేనా నేతలు ఇసుక అక్రమ రవాణాలో చెలరేగి పోతున్నారని...అక్రమార్కులు ఇంతలా అక్రమ రవాణాకు పాల్పడుతున్నా కూటమి ప్రభుత్వం మిన్నకుండి పోయిందని అన్నారు. నదీ పరివాహక ప్రాంతంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడం ద్వారా నదీ పరివాహక ప్రాంతాలను రక్షించడం తమ జై భీమ్ రావ్ భారత్ పార్టీ బాధ్యతని గ్రీన్ ట్రిబ్యునల్ కు జడ శ్రావణ్ తెలియజేశారు. ఇసుక అక్రమ రవాణా నిలువరించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని గ్రీన్ ట్రిబ్యునల్ వివరణ కోరింది. ప్రతివాదులు వడ్డే నవీన్,అంజనప్పకు నోటీసులు జారీ చేయాలని గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించింది.. ప్రిన్సిపల్ సెక్రటరీ మైన్స్,జియాలజీ, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ను కౌంటర్ దాఖలు చేయాలని గ్రీన్ ట్రిబ్యునల్ కోరింది. తదుపరి విచారణ వచ్చేనెల 3 వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రముఖ న్యాయవాది జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ తెలిపారు.

# కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు పట్టిన శని రంగబాబు

● ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు ప్రమోషన్లు ఇచ్చి వెనక్కి తీసుకోవడం సరికాదు ● సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా ● తక్షణమే ధర్నా ను విరమించాలి ● కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఎస్సి,ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ ధర్నాలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



**మచిలీపట్నం,జనవరి 24 (వార్తాప్రభ) :** మచిలీపట్నంలో కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఎస్సీ, ఎస్టీ, బీసీ–సీ అభ్యర్థుల చీఫ్ మేనేజర్ల ప్రమోషన్ల అంశం లో జరిగిన అన్యాయంపై చేస్తున్న ధర్నా కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సంఘీభావం తెలిపారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొని, బాధిత అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. సమస్య పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని... తక్షణమే ధర్నా ను విరమించాలని అభ్యర్థులను కోరారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ కృష్ణాజిల్లా చరిత్రలో ఎన్నడు లేని విధంగా సహకార బ్యాంకులో 100 ఉద్యోగాలను, 120 మందికి ఇంటెన్సివ్ ఇచ్చానని గుర్తు చేశారు. బ్యాంక్ వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య, అయ్యదేవర కాళేశ్వరరావుల ఫొటో లు అన్ని బ్రాంచ్ లలో పెట్టేలా ఆదేశాలు ఇచ్చానని పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయ ఋణాలతో పాటు రైతు బిడ్డలకు విద్య రుణాలు ఇచ్చామని వెల్లడించారు. రైతు నేస్తం పథకం ద్వారా రైతులకు 1200 కోట్ల మేర రుణాలు ఇచ్చామని తెలిపారు. కరోనా సమయంలో ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంక్ ల కన్నా ఎక్కువ మొత్తంలో లోన్లు మంజూరు చేసామని కోవిడ్ ను సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి ఉద్యోగులు పనిచేశారని అన్నారు. తాను చైర్మన్ గా ఉన్న సంవత్సరం లో సహకార బ్యాంకు ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపామని వివరించారు. రాజకీయాల్లో ఉన్నంత వరకు బ్యాంకు బాగోగులు చూస్తూనే ఉంటానని బ్యాంక్ అంటే తనకు అంతా మక్కువ అని చెప్పుకొచ్చారు. బ్యాంక్ జీఎం, ఏసిబి కేసు ఎదుర్కొంటున్న రంగ బాబు వైసీపీ నేతలతో అంటకాగి.... కేసు మాఫీ చేసుకునేందుకు నేడు టీడీపీ వ్యక్తిని అని చెప్పుకుంటున్నారని ఆరోపించారు. బ్యాంక్ కు పట్టిన శని రంగబాబు అని దుయ్యబట్టారు. బ్యాంక్ ఉద్యోగుల కోసం జీతాలు పెంచేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఉద్యోగుల పదోన్నతుల విషయంలో కూడా అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వంలో సహకార సొసైటీల్లో అనేక అక్రమాలు జరిగాయని వారిపై విచారణ జరపాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కు ఫిర్యాదు చేయడంతో పాటు అసెంబ్లీ లో కూడా మాట్లాడానని చెప్పారు.తాను పని చేసిన 13 మాసాల సమయాన్ని కూడా కలుపుకుని 51 ఎంక్వైరీ వేసి నిజాలు నిగ్గు తెలుతాయి అన్నారు. ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు ప్రమోషన్లు ఇచ్చి వెనక్కి తీసుకోవడం సరికాదని భావిస్తున్నానన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని... తక్షణమే ధర్నా ను విరమించాలని అభ్యర్థులకు కోరారు.

# భద్రతా నియమాలు పాటించండి

● ప్రమాదాలు నివారించండి ఆర్టీవో శివారెడ్డి




**కత్తిపూడి,జనవరి 24 (వార్తాప్రభ) :** రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని కాకినాడ ప్రాంతీయ రవాణా అధికారి శివారెడ్డి అన్నారు. 36వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీధర్ ఆదేశాల మేరకు కత్తిపూడి రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కత్తిపూడిలో కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో వాహనం నడిపేటప్పుడు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు,విధిగా హెల్మెట్ ,సీటు బెల్టు ధరించాలని,మద్యం సేవించి వాహనం నడుపు రాదని,మోటారు సైకిల్ పై ముగ్గురు ప్రయాణం చేయరాదు వంటి భద్రతా నియమాలు గురించి ఆర్టీవో శివారెడ్డి వివరించారు.అనంతరం కత్తిపూడి కూడలిలో సుమారు 350 మంది కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో భద్రతా నియమాలు నినాదాలు చేస్తూ వాక్ థాన్ నిర్వహించి గ్రామస్తులను,ఆటో డ్రైవర్లను, వాహనదారులను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో కత్తిపూడి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయిబాబు,అన్నవరం ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్ స్కూల్ లో జాతీయ బాలిక దినోత్సవం



**గన్నవరం,జనవరి 24 (వార్తాప్రభ)** గన్నవరం మండలం వీరపనేని గూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో, శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చే ప్రతిజ్ఞ, వ్యాసరచన పోటీలు, బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వరమ్మ, అంగన్వాడి వర్కర్లు ఎం రమాదేవి, కే రాణి, పి అంజన, బి లక్ష్మీ పాల్గొన్నారు.

# సుదీర్ఘకాల సమస్యకు పరిష్కారం



**విస్సన్నపేట,జనవరి 24 (వార్తాప్రభ)** : స్థానిక మండల కేంద్రంలో రెడ్డిగూడెం రోడ్ లో డివైడర్ తొలగింపు కొరకు చేసిన ప్రయత్నాన్ని స్థానికులు కొందరు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై రెవెన్యూ పరిధిలో సర్వే చేశారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి సమస్య పరిష్కరించేందుకు శనివారం ఉదయం రావాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల మంగళవారం నాటికి వాయిదా పడినట్లు విశ్వసినీ వర్గా సమాచారం అందుతోంది.

# వలలో చిక్కవలసిన చేపలు నీళ్లపై తేలిన మిస్టరీ ?



**విస్సన్నపేట,జనవరి 24 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కోనేరు నందు రెండు రోజులలో జాలరి వలలో చిక్కవలసిన చేపలు అనుమానాస్పదంగా నీటిపై తేలియటంతో చేపల యజమాని షాక్ నకు గురి కావడం జరిగింది. ఐదు టన్నులు చాప పిల్లలను కోనేరులో వదిలి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఇస్తు పెచ్చుతున్నామని తీర రెండు రోజులలో చాపలు పట్టి అమ్మెందుకు సిద్ధమైన సమయంలో మూడు టన్నుల చాపలు చనిపోయి నీటిపై తేలుతూ ఉండటంతో ఉదయం మేత వేసేందుకు వచ్చిన తాము భయభ్రాంతులం అయినట్లు చేపల రైతు టిడిపి బీసీ నాయకులు పలగాని మాధవరావు మీడియాకు తెలిపారు. సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లార్ సినిమాలు తీసే హిచ్ కాక్ కథలు వలె చేపలు చనిపోవడం మిస్టరీగా ఉన్నదని గజకర్ణ గోకర్ణ టక్కు టమార విద్యల ప్రదర్శనలో వాస్తవాలు తెలుసుకునేందుకు మంగళగిరిలో ఉన్న ల్యాబ్ కు పంపినట్లుగా గ్రామపంచాయతీ ఈవో హరికృష్ణ తెలియజేశారు.గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరావు దంపతులు చనిపోయిన చాపలను పరిశీలించారు. పరిసర ప్రాంతంలో అంటు రోగాలు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు చెప్పారు.

# డిగ్రీ ఫలితాలలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

**మైలవరం,జనవరి 24 (వార్తాప్రభ) :** ఇటీవల కృష్ణ యూనివర్సిటీ నిర్వహించిన ఐదవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.బిఏ లో 90 శాతం, బికాం కంప్యూటర్ అప్లికేషన్ లో 95 శాతం,బీఎస్సీలో 92శాతం ఉత్తీర్ణత సాధించారు.కళాశాలలో మొత్తం 93 మంది విద్యార్థులకు గాను 84 మంది ఉత్తీర్ణతతో 90 శాతం విజయం సాధించారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ప్రవీణ వెబ్ ఇంటర్ఫేస్ డిజైనింగ్ లో 100 కి 100 మార్కులు, బి.స్రవంతి కెమిస్ట్రీలో 99 మార్కులు అలాగే ఎం.మేరీ, వి.శ్రీలక్ష్మి వి.స్పందన లు టూరిజం అండ్ గైడెన్స్ లో మంచి మార్కులు సాధించిన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇల్ల రవి ప్రకటనలో తెలిపారు. ప్రశాంత్ ఉష, జాహ్నవి లు వరుసగా 98, 97, 96 మార్కులు సాధించారన్నా రు.మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, అధ్యాపకుల ను ప్రిన్సిపాల్ ఇళ్ళ రవి అభినందిం చారు.

# అత్యంత పారదర్శకంగా గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ

● 11 దుకాణాలకు ఈ నెల 27న గెజిట్ నోటిఫికేషన్ విడుదల ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ,జనవరి 24 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 27న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లాలో 11 మద్యం దుకాణాలను గీత కార్మికుల ఉప కులాలకు కేటాయించేందుకు శుక్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశ గీత కార్మికుల ప్రతినిధులు, అధికారులు సమక్షంలో డ్రా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ నగరం, జగ్గయ్యపేట మున్సిపాలిటీ, వీరులపాడు మండలం, తిరువూరు మండలం, ఎ.కొండూరు మండలం, నందిగామ మండలం, జగ్గయ్యపేట రూరల్ మండలాలకు ఒక్కొక్కటి చొప్పున ఏడు మద్యం దుకాణాలను గౌడ కులస్థులకు డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కొండపల్లి మున్సిపాలిటీ, వత్సవాయి, రెడ్డిగూడెం మండలాలకు ఒక్కొక్కటి చొప్పున మూడు మద్యం దుకాణాలను గౌడ్ కులస్థులకు ఎంపిక చేయడం జరిగిందని, విసన్నపేట మండలం మద్యం దుకాణాన్ని శెట్టి బలిజ కులస్థులకు డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తదుపరి ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఈ నెల 27వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదలవుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్వీ రామశివ, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి, గీత కార్మికుల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# డ్రాయింగ్మరియు డాన్స్ కాంపిటీషన్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్న వీడు విద్యార్థులు ప్రభంజనం



**హనుమాన్ జంక్షన్,జనవరి 24 (వార్తాప్రభ) :** మదర్ థెరిసా ఆర్ట్ అకాడమీ మండపేట అంబేద్కర్ కోనసీమ జిల్లా వారు నిర్వహించిన డ్రాయింగ్మరియు డాన్స్ కాంపిటీషన్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్న వీడు విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు .డ్రాయింగ్ పోటీల్లో 7 గురు విద్యార్థులకు బంగారు పతకాలు, డాన్స్ పోటీల్లో 6 గురు విద్యార్థులకు బంగారు పతకాలు వచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట పుష్పావతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాహిత్య, సాంస్కృతిక, కళా రంగాల్లో బాల్యం నుండే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. చిత్రలేఖన ఉపాధ్యాయులు ఎన్. రజనీ కాంత్ మాట్లాడుతూ విద్యార్థులు చిత్ర లేఖనంలో రాణి0చడం వలన భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. బంగారు పతకాలు గెలుపొందిన వారిలో ఎం .నవీన్ ఆరో తరగతి కే .చంద్రిక జి. మాధురి శ్రీ ఏడో తరగతి ఏం. రమ్యశ్రీ 8వ తరగతి ,బి .భవ్య, బి. రేవతి, కే. ధరణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరావతి, సారధి, బాబీ, జయ లక్ష్మి, పరమేశ్వరి మరియు విద్యార్థులు పాలుగొన్నారు.

# బాలికలు స్వశక్తితో ఎదగాలి



**మచిలీపట్నం,జనవరి 24 (వార్తాప్రభ) :** యుక్త వయసులో ఉన్న బాలికలు అపద సమయంలో ఎవరి సహాయం కోసమో ఎదురుచూడకుండా స్వశక్తితో ఎదుర్కోవాలని అని, ఆ దిశగా అడుగులు వేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ కాలానుగుణంగా బాలికల ఆలోచనా సరళి మార్చుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోనుకాకుండా జీవితాన్ని తీర్చి. ఫార్మసీ కళాశాల విభాగాధిపతి ఆచార్య మారుతి మాట్లాడుతూ మహిళల్లో పెరుగుతున్న చైతన్యానికి కృష్ణా విశ్వవిద్యాలయం చక్కని ఉదాహరణ అన్నారు. మహిళా ఉద్యోగులు, మహిళా విభాగాధిపతులు, మహిళా విద్యార్థినులు అధిక సంఖ్యలో ఉన్న విషయాన్ని ప్రస్తావించారు.అనంతరం ఎం ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓగిరాల గ్రామం లో పశు ఆరోగ్య శిబిరం



**హనుమాన్ జంక్షన్, జనవరి 24 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం ఓగిరాల గ్రామం నందు ఆంధ్రప్ర దేష్ ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పాడి రైతులకు మందులు, మినరల్ మిక్చర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ నుండి ఏ డి డాక్టర్ శ్రవణ్ కుమార్, వి ఏ ఎస్ డాక్టర్ శ్రీ దివ్య, ఏ హెచ్ ఏ దివ్య, జిలానీ, ఓగిరాల పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘ అధ్యక్షులు సజ్జా వెంకట సుబ్బారావు,వేతన కార్యదర్శి సి హెచ్ ప్రసన్న రాణి, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాపులపాడు దాసాంజనేయ స్వామి దేవస్థానమునకు దాన్యం బస్తాలు విరాళం



**హనుమాన్ జంక్షన్, జనవరి 24 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామ వాస్తవ్యులు శ్రీమాన్ మున్నంగి శేషగిరిరావు దంపతులను కలిసి కలిసి బాపులపాడు శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో జనవరి 30వ తేదీ నుండి ప్రారంభమై ఫిబ్రవరి 2వ తారీఖున జరపబడు ధ్వజ స్తంభము, మరియు ఇతర విగ్రహముల ప్రతిష్ట గురించి తెలియపరచి ప్రతిష్టామహోత్సవమునకుజి ఆహ్వానించడమైనది. తప్పకుండా ప్రతిష్టా మహోత్సవానికి కుటుంబ సమేతంగా విచ్చేస్తామని తెలియజేశారు. వీరి దంపతులు రెండు బస్తాలు ధాన్యాన్ని దాన్యాధివాసమునకు కమిటీ సభ్యులకు అందజేశారు. వీరి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# కాజ్వే పై లైటింగ్ పనులకు శ్రీకారం చుట్టిన టీడీపీ నేత చింతల




**పెనుగంచిప్రోలు,జనవరి 24 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మున్నేరు కాజవే పై లైటింగ్ లేక ప్రజలు రాత్రి సమయంలో చాలా ఇబ్బంది గురవుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య లైటింగ్ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ లైటింగ్ పనులు వచ్చే సంవత్సరం (2026) మార్చి ఏప్రిల్ నెలలలో బాగు చేస్తారేమో అని గ్రామ ప్రజలు భావించారు. కానీ ఒక సంవత్సరం ముందుగానే కాజ్ వె పై లైటింగ్ పనులు ప్రారంభించినారు.శుక్రవారం నుండి పాడైన పోల్స్ ను తీసివేసి వాటి స్థానంలో కొత్త ఫోల్స్ ను ఏర్పాటు చేసి లైటింగ్ మొత్తం పూర్తి కాగానే మన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పునఃప్రారంభించబడునని తెలుగుదేశం కార్యకర్తలు తెలిపారు.

# సమిష్టి కృషితో ఆసుపత్రి అభివృద్ధికి పని చేయాలి: కలెక్టరు షాన్ మోహన్



**కాకినాడ,జనవరి 24 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు,అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్,జిల్లా కలెక్టరు షాన్ మోహన్, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా జీజీహెచ్ అభివృద్ధి కమిటీకి నూతనంగా నియమితులైన గౌరవ సభ్యులు,వివిధ విభాగాల వైద్య అధికారులు హాజరయ్యారు.మెడికల్ ఎక్విప్మెంట్, సివిల్ వర్క్,అంతర్గత రహదారుల నిర్మాణం, కొత్త వాటర్ ట్యాంకు నిర్మాణం,పార్కింగ్ ప్రదేశం, స్ట్రక్చర్స్, ర్యాలీలు,ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు,ఎంఆర్ఐ స్కానింగ్ కు ఫిల్మ్స్, ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్, మున్సిపల్ వాటర్ పైప్ లైన్లు వంటి ప్రధానాంశాలకు ఈ సమావేశంలో కమిటీ చర్చించింది. జిల్లా కలెక్టరు షాన్ మోహన్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ వార్డుల్లో పనిచేస్తున్న వైద్యులు ఇతర సిబ్బంది హాజరు, ఓపి,మందులు ఇచ్చే కౌంటర్ల దగ్గర రద్ది లేకుండా చూడటం, వార్డుల్లో నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జీజీహెచ్ లోని మౌలిక సదుపాయాలు కలప్పనకు ప్రభుత్వానికి నివేదిక పంపించడంతోపాటు వివిధ సంస్థల సామాజిక బాధ్యత కింద,నిధులు సమకూర్చుకొని జీజీహెచ్ అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నూతనంగా నియమితులైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టరు షాన్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ఉమ్మడి తూర్పుగోదావరి పశ్చిమగోదావరి విశాఖపట్నం జిల్లాలో నలుమూలల నుంచి నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు జీజీహెచ్ ద్వారా వైద్య సేవలు పొందుతున్నందున జీజీహెచ్ మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.ఇదివరికే జీజీహెచ్ ను సందర్శించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా తన దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని ఎంపీ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో జీజీహెచ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జిల్లాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాల కంటే ఆసుపత్రి అభివృద్ధి ఎంతో ముఖ్యమైనదన్నారు. కాకినాడ ఎంపీ ల్యాండ్స్ నిధులు అత్యధికంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో 500 పడకల ఎంసీహెచ్ బ్లాక్ భవనాలు నిర్మాణానికి 2014లో ప్రభుత్వము అనుమతి ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం మారిన తర్వాత అవి నిలుపుదల అయిపోయాయని, ఆర్ఎంసీలో చదువుకుని డాక్టర్లు అయిన వారు పూర్వ విద్యార్థులు అందరూ రూ.40 కోట్లతో భవనాలు నిర్మించాలని నిర్ణయించారని వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎస్.లావణ్య కుమారి, డీఎంఅండ్ హెచ్వో డా. జె.నరసింహ నాయక్, డిసిహెచ్ఎస్ ఎన్.స్వప్న, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, ఏపీ. ఎంఎస్ఐడీసీ ఈఈ సీహెచ్.రత్నరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ కర్త డా.పి.రాధాకృష్ణ,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అమన్ జైన్, ఇంటి.గంగా రాజేష్, వి.ఉమామహేశ్వరి, ఎం.లక్ష్మణమూర్తి,డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, అడ్డగర్ల శివ,జీజీహెచ్ వివిధ విభాగాల అధిపతులు ఇతర వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.బి.ఆర్.సి.ఇ లో జాతీయ బాలికా దినోత్సవం



**మైలవరం,జనవరి 24 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ లో కళాశాల ఐసిసి, సహేలి గర్ల్స్ క్లబ్ , ఎన్ .ఎస్.ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ సి సి ప్రిసైడింగ్ ఆఫీసర్ డా.పి.శోభారాణి మాట్లాడుతూ బాలికలు తమ ఆశయాలు సాధించుకోవటానికి,ఉన్నత విద్య ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. సహేలి గర్ల్స్ క్లబ్ మెంటర్ డా.కె.రాణి రుద్రమ ప్రసంగిస్తూ బాలికల మరియు మహిళ హక్కుల పరిరక్షించటం, పోషకాహార లోపం, లింగ ఆధారిత హింస నుంచి రక్షించటం కోసం ప్రభుత్వం వివిధ రకాల పథకాల ద్వారా సహాయం చేస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడు తూ ప్రతి బాలిక తన జీవితం, ఆరోగ్యం, శ్రేయస్సు గురించి ఎంపిక చేసుకొని స్వేచ్ఛను కలిగి ఉండాలని తెలిపారు. కళాశాల కో –ఫౌండర్ అండ్ హానరరీ ఛైర్మన్ లకి రెడ్డి జయ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మైలవరం బాలికల హైస్కూల్ లో చదువుతూ ఆర్థికంగా వెనుక బడిన ముగ్గురు బాలికలకు ఒక్కొక్కరకి రూ.5000 లు చొప్పున సహాయం చేసింన అలాగే ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు కళాశాల విద్యార్థుల సహాయంతో కె.పూజిత కు రూ.50,000 లు, ICC, సహేలి గర్ల్స్ క్లబ్ వారిని ఎస్.ఎస్ యూనిట్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ రెడ్డి, ICC, సహేలి గర్ల్స్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఎన్ .ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సెక్రటరీ అండ్ ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డి , కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## “రోడ్డు భద్రత మనందరి బాధ్యత.

**హెల్మెట్ ధరించు ప్రాణాలు కాపాడుకో.”**
**ఎస్ఐ మాలోత్ రమాదేవి**






**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ రోడ్డు భద్రతా మహెూత్సవాల భాగంగా సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి ఆధ్వర్యంలో ధన్వంతరి కాలేజ్ ఫార్మసీ విద్యార్థిని విద్యార్థుల తో వినూత్నంగా కాలేజ్ నుంచి సుజాతనగర్ సెంటర్ వరకు రూట్ మార్చ్ నిర్వహిస్తూ వాహనదారులకు యువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు అనంతరంసుజాతనగర్ ప్రధాన కూడలిలో విద్యార్థినీ విద్యార్థుల తో కలిసి మానవహారం నిర్వహించి ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జవహర్ నగర్ లో ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**● ఫిబ్రవరి ఏడున మంద కృష్ణ మాదిగ తలపెట్టిన వేయి గొంతులు - లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ● మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాప్రా మండల ఇన్చార్జి ● వడ్డేపల్లి శివకుమార్ మాదిగ**






**జవహర్ నగర్, జనవరి,24:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ దళిత భవనం లో ఫిబ్రవరి ఏడో తారీఖున తలపెట్టిన వేయి గొంతులు – లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మరియు నెల 27న మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, అన్నోజిగూడకు మంద కృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు కాబట్టి ఈ కార్యక్రమానికి ప్రతి మాదిగ బిడ్డలంతా భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. జవహర్ నగర్ లో ఉన్నటువంటి ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాలు మరియు అన్ని కుల సంఘాలు ప్రజా సంఘాలు మద్దతు కోరుతూ, వేయి గొంతులు – లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజవంతం చేయడానికి ఎమ్మార్పిఎస్ నాయకులకు సూచనలు చేశారు..ఈ కార్యక్రమానికి కొమ్ము ఆనంద్ మాదిగ సభాధ్యక్షత వహించగా మాదిగ జర్నలిస్ట్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు తూటి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొత్త నరేష్ మాదిగ, మాదిగ జర్నలిస్ట్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు నాయకులు భాషిపాక మహేందర్, అంబాల విష్ణు, మొదటితరం నాయకులకు కొన్నే వేణు మాదిగ, అరుంధతి నగర్ అధ్యక్షులు పరమేష్, ప్రధాన కార్యదర్శి విక్రమ్, ఏసన్న, గబ్బిలాల పేట ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, నాయకులు యాకస్వామి, ఆనందస్ ప్రకాష్, నాగనూరి యాదయ్య, గండి శ్రీనివాస్, పులిపాక తిరుపతి, మొగిలిపాక వెంకటేష్, మల్లెపాక మల్లేష్, మబ్బు అంజయ్య, మేడ స్వామి, తూర్గొండ కొమురయ్య, గాదరి స్వామి, ఎల్లాస్వామి, అజయ్, ఆశయ్య, నరేష్, ఆంజనేయులు, ఐలయ్య, యాదగిరి, రవి, గుర్రం కొరయ్య, గుర్రం లక్ష్మయ్య, దయానంద్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్రియాశీల నాయకుడు పరిటాల రవి- కూన శ్రీశైలం గౌడ్



**నిజాంపేట్ జనవరి 24 (వార్తాప్రభ)** : కుత్బులాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్లో పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిటాల రవి మంత్రిగా ఉన్న సమయంలో ఆయన ప్రజలకు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. అలాగే పేద ప్రజలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు పరిటాల రవి అన్నారు. ఆయన సేవలు ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో మెదులుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ జెట్టి కుసుం కుమార్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నర్సిరెడ్డి భూపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజవర్గం ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజవర్గం ఇంచార్జ్ బండి రమేష్, బండి శ్రీనివాస్ గౌడ్, పులి సందీప్, మోతి శ్రీనివాస్ యాదవ్, అర్వ వెంకట్, గుమస్తా మధు, ప్రభాకర్ రెడ్డి నిర్వాహకులు నీలపాటి కరుణాకర్ రావు, సుందూరి అనంత చౌదరి, అంతయ్య, శశి, కోటేశ్వరరావు, వంశీ, రమేష్, శివాజీ, పరిటాల రవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిని మింగుతున్న ఇసుకాసురులు!!

**● క్షేత్రస్థాయిలో పాతుకుపోయిన మాఫియా ● ప్రభుత్వాలు మారిన ఆగని దందా? ● తుమ్మల పొదల్లో అక్రమంగా నిర్మించిన ర్యాంప్ ● గుర్తుచప్పుడు కాకుండా ట్రాక్టర్లలో తరలింపు ● బబ్రాజమానం భజగోవిందం లాగా అధికారులు ● పార్టీలు మారుతున్నది లత్కోర్ దందాలకేనా? ● వైట్ చొక్కా లేస్తున్నది ప్రకృతి ధనం దోచుకోవడానికేనా? ● రాజకీయ అండదండలతో అందినకాడికి దండుకుంటున్న వైనం? ● టాస్క్‌ఫోర్స్ దాడులు తగ్గడంతోనే జోరుగా అక్రమ రవాణా? ● గోదావరి నది ఆనకట్టలపై సీసీ కెమెరాల ఏర్పాటు డిమాండ్**







**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 24 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇసుకసురులు గోదావరి నదిలోని ఇసుకను మింగేస్తున్నారు. అందిన కాడికి దోచేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పాతుకుపోయిన మాఫియా ఎప్పుడు అదును దొరికినా గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ఇసుకను తవ్వుతూ లక్షలు, కోట్లు గడిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన ఆగని దందాలు చూసి జనం ఇక ఎవరు వచ్చినా ఇటువంటి దందాలను అరికట్టే అవకాశాలు శూన్యమే అని తమ మనసులోని ఆవేదనను బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోనికి వెళితే..... గోదావరిఖని గోదావరి పరివాహక ప్రాంతం బొగ్గు గనుల మిశ్రమమే గోదావరిఖని ప్రాంతం. మరి అలాంటి గోదావరిఖని ప్రాంతంలోని గోదావరి నదిలో నీరు లేక ఇసుక మేటలు స్పష్టంగా కనపడుతున్న నేపథ్యంలో మల్కాపూర్ శివారు నుంచి, డంపింగ్ యార్డ్ లోపలి నుండి ఫిల్టర్ బెడ్ పక్కన వరకు అక్రమంగా ర్యాంప్ నిర్మాణం సైతం చేపట్టి జెసిబి, కూలీలతో ఇసుకను ట్రాక్టర్లలో నింపి అక్రమంగా రవాణా చేస్తున్నారు. మరి ఇంత జరుగుతున్నా బబ్రాజమానం భజగోవిందం లాగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు విశ్వసనీయంగా వినిపిస్తున్నాయి. పార్టీలు మారుతున్నది లత్కోర్ దందాలకేనా? అని , వైట్ చొక్కా లేస్తున్నది ప్రకృతి ధనం దోచుకోవడానికేనా? అని ప్రశ్నిస్తున్నారు. రాజకీయ అండదండలతో అందినకాడికి దండుకుంటున్న వైనం? చూసి పలువురు ని చెందుతున్నారు. గనుల శాఖ, టాస్క్ ఫోర్సు దాడులు తగ్గడంతోనే జోరుగా అక్రమ రవాణా కొనసాగుతున్నదని విశ్వసనీయ ఆరోపణలు వినిపిస్తున్నాయి. గోదావరి నది ఆనకట్టలపై సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రకృతి ధనాన్ని కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు ఉన్నదని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 28న ఎన్టీపిసిలో పబ్లిక్ హియరింగ్!!

**● ప్రజాభిప్రాయ సేకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు ● ప్రశాంతమైన వాతావరణంకై పకడ్బందీ భద్రత ● అన్ని డిపార్ట్మెంట్లు సమన్వయంతో ముందుకు సాగాలి ● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 24 (వార్తాప్రభ ప్రతినిధి)**3X800 మెగావాట్ల అడిషనల్ ప్లాంట్ ఏర్పాటుపై ఈనెల 28 మంగళవారం రోజున ఎన్టీపిసి, జ్యోతి నగరులో గల జిల్లా పరిషత్ పాఠశాలలో పబ్లిక్ హియరింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణకు ఎటువంటి ఆటంకులు జరగకుండా కట్టుదిట్టమైన పకడ్బందీ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు రామగుండం కమిషనర్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు వివిధ అధికారులతో శుక్రవారం సిపి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు కమిషనర్ ఆఫ్ పోలీస్. ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్న నేపథ్యంలో అన్ని డిపార్ట్మెంట్లు సమన్వయంతో ముందుకు సాగాలి అని తెలిపారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి చేతన, ఎన్టీపిసి సీజీఎం చందన్ కుమార్ సమంత, పలు మండలాల తహశీల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు “అందరి వాడినై” పని చేశా!!

**● పోరాటం, ఆలోచనతో డివిజన్ అభివృద్ధి ● 30 ఏళ్ల నిర్లక్ష్యానికి చరమగీతం పాడిన ● సహకరించిన డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు ● మూడవ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్**





**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 24 (వార్తాప్రభ ప్రతినిధి)**ఐదేళ్లు “అందరి వాడినై” పని చేశా అని ప్రజలకు తన భావనను తెలియజేశారు రామగుండం నగరపాలక సంస్థ మూడవ డివిజన్ కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్. ఈ మేరకు తన ఐదేళ్ల పదవీకాలం మరో రెండు రోజుల్లో ముగుస్తున్న నేపథ్యంలో శుక్రవారం డివిజన్ ప్రజలను నేరుగా ఇంటింటికి వెళ్లి కలిసి సహకారం అందించిన సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పోరాటం, తెలివి, ఆలోచనతో డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగించానని అన్నారు. 30 ఏళ్ల నిర్లక్ష్యానికి చరమగీతం పాడి ఎన్టీపీసీ, సింగరేణి సిఎస్ఆర్ నిధులతో డివిజన్ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగించామని తెలిపారు. సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, ఆర్వో వాటర్ ప్లాంట్, ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ, ఓపెన్ జిమ్, పార్కులు, సోలార్ లైట్లు, పారిశుద్ధ్యం, తాగునీరు, ఇలా వివిధ రకాలుగా అభివృద్ధిలో ముందుకు సాగామని తెలిపారు. ఏది ఏమైనా ప్రజా సమస్యలపై తాను చేసిన పోరాటం అత్యధికంగా సంతృప్తినిచ్చిందని కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్ భావోద్వేగానికి గురి కావడం కొసమెరుపు.

# ఆరోగ్య సమస్యలకు అధునాతన పద్ధతిలో పరిష్కారం!!

**● లాప్రోస్కోపిక్ ద్వారా అండాశయ సిస్టెక్టమీ సక్సెస్ ● గైనకాలజీ బృందం శ్రమతో రోగికి శాశ్వత ఉపశమనం ● రోగుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి సైతం ఆపరేషన్లు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 24 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆరోగ్య సమస్యలకు అధునాతన పద్ధతిలో శాశ్వత పరిష్కారం చూపెట్టారు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజీ విభాగం వైద్యులు. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కడుపు నొప్పితో బాధపడుతున్న 19 సంవత్సరాల రజిత అనే అవివాహితకు లాప్రోస్కోపిక్ ద్వారా అండాశయ సిస్టెక్టమీ ఆపరేషన్ సక్సెస్ చేశారు. అండాశయ సిస్టెక్టమీ అనగా అండాశయం, లేదా దాని ఉపరితలం నుండి తిత్తిని తొలగించే శస్త్రచికిత్స అని వైద్యులు ప్రకటనలో వివరాలను తెలిపారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలోని గైనకాలజీ డాక్టర్ల బృందం శ్రమతో రోగికి శాశ్వత ఉపశమనం లభించడం పట్ల రోగి బంధువులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# హైదరాబాద్

## మార్పును మనతోనే మొదలు పెడదాం!!

**● హెల్మెట్ తలకు మాత్రమే కాదు... కుటుంబానికి కూడా భరోసా ● ట్రాఫిక్ నియమాలతో సుఖమయ ప్రయాణం సులభం ● “లైట్ తీసుకుంటే లైఫ్”కు నో గ్యారెంటీ ● రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బి.రాజేశ్వరరావు**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 24 (వార్తాప్రభ ప్రతినిధి)** మార్పును మనతోనే మొదలు పెడదాం అని తెలిపారు రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బి.రాజేశ్వరరావు. ఈ మేరకు శుక్రవారం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులు, ప్రయాణికులు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన చేపట్టారు సిఐ రాజేశ్వరరావు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలను చేశారు సిఐ. హెల్మెట్ తలకు మాత్రమే కాదు... కుటుంబానికి కూడా భరోసా అని అన్నారు. ట్రాఫిక్ నియమాలతో సుఖమయ ప్రయాణం సులభం అవుతుంది అని తెలిపారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్ లాంటి తప్పిదాలను ఎట్టి పరిస్థితుల్లో చేయవద్దని హెచ్చరించారు. “లైట్ తీసుకుంటే లైఫ్”కు నో గ్యారెంటీ ప్రమాదం దాగి ఉన్నదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు సంతోష్ కుమార్, హరి శేఖర్ ఆర్టీవో అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రిల దోపిడీకి అడ్డుకట్ట వెయ్యాలి

**సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ జనవరి 24 (వార్తాప్రభ)** : సరూర్నగర్ కొత్తపేట్ అల్కానందా హాస్పిటల్ లో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ దోపిడీని నిరసిస్తూ నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఐడిపిఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరియు నగరంలో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటలు ప్రభుత్వాన్ని గాని, ప్రజలను కానీ లెక్కచేయకుండా ప్రతి చిన్న జబ్బుకు కూడా లక్షల రూపాయలు వసూలు చేసుకుంటూ ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్న సందర్భాలు నిత్యం మన ముందు కనిపిస్తూనే ఉన్నాయని , కానీ ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు ఆయా ఆస్పత్రి యాజమాన్యాల యాజమాన్యాలపై ప్రేమను చూపిస్తూ, మోసపోయిన ప్రజలను పట్టించుకోవట్లేదని , దాని పర్యావసరమే నేడు సరూర్నగర్ కొత్తపేట్ అలకానంద హాస్పిటల్లో కిడ్నీ దందాల వ్యవహారం వెలుగు చూసిందని,దీనికి ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని సిపిఐ నాయకులు అన్నారు. కావున ఇప్పటికైనా ప్రజలు కానీ, సంస్థలు కానీ ఆసుపత్రిలో జరిగిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే ఇలాంటి సంఘటనలే పునరావృతం అవుతాయని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సినటువంటి వైద్యులు ఆసుపత్రి యాజమాన్యాలు డబ్బు వ్యామోహంతో వారి విధులను నిర్వర్తించకుండా కేవలం డబ్బులు వసూళ్ల పైన దృష్టి పెడుతున్నారని కావున అన్ని ఆసుపత్రులను ప్రభుత్వం నియంత్రణలోకి తీసుకోవాలని సిపిఐ గా డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాలలో ప్రైవేట్ ఆస్పత్రిలో చేస్తున్నటువంటి దోపిడీపై సిపిఐ గా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్,నరసయ్య, ఎమ్మెస్ రెడ్డి, ఇమామ్, వంశీ, సామెల్, యాదగిరి, మహేష్, మజ్జగిరి, కృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి కి సన్మానం



**కుత్బుల్లాపూర్ జనవరి 24 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్ల మాధవి గోపాల్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారోజువారి కార్యక్రమంలో భాగంగా తన నివాసం వద్దకు వచ్చిన ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందడి సుదర్శన్ రెడ్డి, కొంపెల్లి పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, గోపాల్ రెడ్డి,, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య గౌడ్, కావలి గోపాల్, సంజీవ్ కుమార్, టైగర్ రాములు, నరసింహారెడ్డి, పరశురాములు, రామ్ చందర్, శ్యామల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఈసారి భారతరత్నలు వీరేనా ?

దేశంలో అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న అన్నది తెలిసిందే. ఆ తరువాత స్థానం పద్మ విభూషణ్ ది. ఆ తర్వాత పద్మ భూషణ్, పద్మశ్రీ వంటివి ఉంటాయి. దేశానికి ఎంతో సేవ చేసిన వారికి వివిధ రంగాలలో గుర్తింపు తెచ్చుకున్న వారికి ఈ అత్యున్నత పౌర పురస్కారాలని ఇస్తూంటారు. వారిని చూసి భావి తరాలు స్ఫూర్తి పొందాలని వారిలా దేశానికి తమ వంతుగా సేవ చేయాలని అన్న దాంతోనే ఈ అవార్డులు ఇస్తారు. ఇక దేశ అత్యున్నత పౌర పురస్కారం అయిన భారతరత్నను 1954 నుంచి ఇస్తున్నారు. ఇప్పటిదాకా చూస్తే 53 మంది భారతరత్న పురస్కారాన్ని అందుకున్నారు. మరణాంతరం కూడా ఈ పురస్కారం అందచేస్తారు. అలా కోవలో చాలా మందికి ఈ అవార్డు దక్కింది. ఇక 2024లో అత్యధికంగా ఒకేసారి అయిదుగురికి భారతరత్న అవార్డుని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఇదే బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 1999లో ఒకేసారి నలుగురికి భార రత్న ఇచ్చింది. అలా ఈ రెండు సందర్భాలలో ఎక్కువ మందికి ఈ అవార్డుని అందించారు. ఈసారి భారతరత్న అవార్డులు ఎన్ని ఇస్తారు ఎందరికి ఇస్తారు అన్నది చర్చగా సాగుతోంది. దేశంలో చూసుకుంటే ఇటీవలే మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఉన్నారు. ఆయన దేశ గతినే మార్చారు. ఆర్ధిక సంస్కరణల శిల్పిగా పేరు పొందారు. ఈ రోజు దేశం ఐదో అతి పెద్ద ఆర్ధిక వ్యవస్థగా నిలిచింది అంటే దానికి ఆయనే కారణం. ఆయన మరణం తరువాత మోడీ ప్రభుత్వం ఎంతలా ఆయనకు నివాళులు అర్పించిందో చూసిన వారు అంతా ఆయన పేరుని భారతరత్నకు తప్పక పరిశీలించవచ్చు అని భావిస్తున్నారు. అదే విధంగా దేశంలో భారీ వ్యాపార దిగ్గజంగా మారి దేశ ఆర్ధిక పారిశ్రామిక రంగానికి చోదక శక్తిగా నిలిచిన రతన్ టాటా గత ఏడాది కన్నుమూసారు. ఆయనకు కూడా ఈ అవార్డు ప్రకటించాలని డిమాండ్ అయితే ఉంది. అదే విధంగా చూస్తే మూడు దశాబ్దాల క్రితం కన్నుమూసిన నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. దాంతో ఆయనకు ఈ ఏడాది ప్రకటించవచ్చు అన్న ఆశ అయితే తెలుగు వారిలో నిండుగా ఉంది. ఎందుచేతనంటే ఈసారి కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమికి ఊపిరి అంతా తెలుగుదేశం నుంచే అందుతోంది. పైగా ఇటీవల ఏపీకి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న గారికి భారతరత్న ఇవ్వాలని కోరారని వార్తలు వచ్చాయి. ఇక దేశంలో బహుజనులను అందరినీ కూడగట్టి సామాజిక రాజకీయ విప్లవానికి నాంది పలికిన బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ కి భారతరత్న అవార్డు ప్రకటించాలని బీఎస్పీ అధినేత్రి మాయావతి కోరుతోంది. కాన్షీరాం దళిత జన ఉద్ధారకుడిగా పేరు పొందారు. దాంతో ఆయనకు ఈ అత్యున్నత పురస్కారం ఇవ్వడానికి అన్ని అర్హతలు ఉన్నాయని అంటున్నారు. ఇక చూడబోతే లిస్ట్ లో మరికొంతమంది దిగ్గజాల పేర్లు కూడా ఉన్నాయని అంటున్నారు. సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నేత ములాయం సింగ్ యాదవ్ కి ఈ అవార్డు ఇవ్వాలని డిమాండ్ ఉంది. ఆయన బీసీల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారు. అలాగే ఒడిశాకు చెందిన మాజీ సీఎం దివంగత నేత బిజూ పట్నాయక్ పేరు కూడా వినిపిస్తోంది. అదే వరసలో , వీర్ సావర్కర్,జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలే, బిహార్ కి చెందిన మొదటి ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీకృష్ణ సింగ్, బీపీ మండల్ ఇలా చాలా మంది ప్రముఖుల పేర్లు అయితే ఈ ఉన్నతమైన పురస్కారం కోసం వినిపిస్తున్నాయి. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా నలుగురు లేదా అయిదురుగురికి ఈ అవార్డుని కేంద్రం ప్రకటించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రతీ ఏటా రిపబ్లిక్ డే వేళ భారతరత్న సహా పద్మ పురస్కారాలకు ఎంపిక చేసిన వారి పేర్లను ప్రకటిస్తారు. ఈసారి ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉన్నందువల్ల ఫిబ్రవరి మొదటి వారంలో ఈ జాబితాను కేంద్రం ప్రకటిస్తుంది అని అంటున్నారు. చూడాలి మరి ఎవరు భారత రత్నలుగా ఎంపిక అవుతారో.

## కంభం పాటికి నివాళ్లు అర్పించిన వై సిపి నేత తన్నీరు..



**పెనుగంచిప్రోలు, జనవరి 24( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త కంభంపాటి కోటేశ్వరరావు అనారోగ్య కారణం గా శుక్రవారం మరణించినారు, విషయాన్ని తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి పార్థికదేహాన్ని సందర్శించి నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వై సిపి మండల పార్టీ అధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సర్పంచ్ జ్యోతి – బ్రహ్మ%శీ%,కొత్తపల్లి పెంటయ్య, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గంగురు ప్రసాద్, వెగినాటి నరసింహారావు, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ జామియా, యానాల సురేష్, గింజుపల్లి శీను, నంబూరు రవి, లింగగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల నాగరాజు, గడ్డం రామకృష్ణ తదితరులు నివాళులు అర్పించారు.

## చదువుకున్న బాలిక దీపిక



చదువుకున్న బాలిక
వెలుగునిచ్చు దీపిక
అవనిలో అవుతుంది
నింగిలోని తారక
బాలికలు చదివితే
వృద్ధి చెందు దేశము
గొప్పగా ఎదిగితే
బాగుండు! జీవితము
బాలిక చదవాలోయ్!
ఏలిక కావాలోయ్!
వివక్షత విడిచిపెట్టి
భరోసా ఇవ్వాలోయ్!
వంటింటి కుందేలు
కారాదోయ్! బాలిక
పంజరంలో చిలుక
కాకూడదు బాలిక

**గద్వాల సోమన్న**
,ఎమ్మిగనూరు,9966414580.

# స్నేహితుడా నీ హితం కోరే స్నేహితులం నీకు అండగా మేముంటాము



**విజయవాడ పశ్చిమ జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్నేహితుని కోసం స్నేహితులు చేయి చేయి కలిపారు. ఓ మంచి లక్ష్యంతో ఆలోచనలకు పదును పెట్టారు. దివ్యాంగుడుకు దైనందిన కార్యక్రమాలకు అనుకూలత కోసం ప్రత్యేకంగా రూపొందించిన మూడు చక్రాల సైకిల్ వితరణగా అందించారు. స్నేహితుడా నీ హితం కోరే స్నేహితులం మేము నీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కె ఎల్ రావు పార్క్ హ్యాపీ వాకర్స్ క్లబ్ వారు చేసే సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక 47వ డివిజన్లో నివసిస్తూ. గత కొన్ని సంవత్సరాలు క్రితం దురదృష్టశాస్తు విద్యుత్ ఘాతానికి గురై రెండు కాళ్లు పనిచేయునటువంటి. గోరి సత్యమూర్తి కి వారి వాకింగ్ క్లబ్ సభ్యుల సౌజన్యంతో మూడు చక్రాల స్టీలు సైకిల్ రిక్షాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి వారికి అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ వేశపోగు ఆల్ఫ్రెడ్ , మాట్లాడుతూ. క్లబ్ ద్వారా చేసేటటువంటి పలు కార్యక్రమాలు అన్నిటికీ. తమ వంతు సహకారం అందిస్తున్నటువంటి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్,జాయింట్ సెక్రెటరీ యోగా సుబ్బారావు,ఉయ్యాల అచ్చు బాబు తదితరులు పాల్గొన్నారు. స్నేహితులు తన సంక్షేమం కోసం పడుతున్న తాపత్రయం కి గోరి సత్యమూర్తి తన స్నేహితులకు బృందానికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్ పోలీసులు పొంచి ఉన్నారు రూటు మార్చండిరో........

- ట్రాఫిక్ పోలీసులను చూసి రివర్స్ చేసి పారిపోతున్న ద్విచక్ర వాహన చోదకులు
- ప్రధాన మార్గాల్లో తిష్టవేసి హెల్మెట్ లేనివారికి జరిమానా విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు





**విజయవాడ పశ్చిమ జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ట్రాఫిక్ పోలీసులు కేసులు రాస్తున్నారు రూటు మార్చండిరో.....అంటూ ట్రాఫిక్ పోలీసులను గమనించిన ద్విచక్ర వాహన చోదకులు తమ బండ్లను వెనక్కి తిప్పి పారిపోతున్నారు. ఒక దారిలో తప్పుకొన్నా మరో మార్గంలో కూడా పోలీసులు కాపుకాసి హెల్మెట్ లేకుంటే జరిమానా లు విధిస్తున్నారు. ఐతే ఇక్కడ ఓ విషయం గ్రహించాలి. జరిమానా చాలానాలు ఆన్ లైన్ లో చెల్లింపు సమస్యలను దూరం చేస్తూ పోలీసులు ద్విచక్ర వాహన చోదకులకు ""బంపరాఫర్ లాగా మొబైల్ వసూళ్లు చౌకర్యం అందుబాటులోకి తెచ్చారు."""" గతంలో సర్వర్లు మొరయిస్తున్న సంఘటన చోటు చేసుకొనేది. ఇంటర్నెట్ సెంటర్లు అందుబాటులో వుండేవి కాదు పోలీసులేమో చాలానా రసీదు చూపిస్తేనే బైక్ తాళాలు ఇచ్చేవారు కాదు. ఇలాంటి ఇబ్బంది వచ్చిన సందర్భంలో పోలీసులకు ద్విచక్ర వాహన చోదకులకు తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకునేది. అలాంటి ఇబ్బందులు లేకుండా సచివాలయం మహిళా పోలీసులను రంగంలో దించి ఆన్ లైన్ మొబైల్ వసూలు కేంద్రాలు అందుబాటులో తెచ్చారు. శుక్రవారం భావానిపురం సెక్టార్ ట్రాఫిక్ పోలీసులు మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ పై ఓవర్ బ్రిడ్జిపై శుక్రవారం ఉదయం ఏడా పెడా కేసులు రాశారు. హెల్మెట్ లేని వారికి జరిమానా విధించిడంతో పాటుగా వారికి అవగాహన హితవచనాలు చెబుతున్నారు. వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమంలోభవానిపురం సెక్టార్ ట్రాఫిక్ ఎస్ ఐ శివరామకృష్ణ, కానిస్టేబుళ్ళు మురళి, సుధీర్ , సచివాలయం మహిళా కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సులకు ప్రపంచ స్థాయిలో డిమాండ్

### నిమ్రా నర్సింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం జనవరి 24(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నిమ్రా నర్సింగ్ కళాశాలలో శుక్రవారం నాడు స్కిల్ ఇంటర్నేషనల్ కార్యకలాపాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి మరియు సీఈవో ఆదేశాలతో నిమ్రా నర్సింగ్ కళాశాలలో ఓరియంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ ఇంటర్నేషనల్ యాక్టివిటీస్ పై విస్తృత అవగాహన కల్పించడమే కాకుండా,నర్సులకు విదేశాల్లో లభ్యమవుతున్న ఉపాధి అవకాశాలు గురించి వివరించారు. నర్సింగ్ విద్యార్థులకు వివిధ దేశాలలో అవసరమైన నైపుణ్యాలు, ఆర్థికాభివృద్ధికి అనువైన అవకాశాలు, మరియు గ్లోబల్ హెల్త్ కేర్ రంగంలో ఉపాధి అవకాశాలను వివరించారు. విదేశీ ఉపాధి కోసం అవసరమైన ప్రామాణీకరణ పద్ధతులు మరియు సర్టిఫికేషన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధులు ఎస్. శ్రీనివాస రావు,లావణ్య, నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైన నారాయణమూర్తి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ కోకిల ఇతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పంచాయితీ బోర్డు సత్తార్ కుమారుడు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర, దారపనేని, బైరెడ్డి, పువ్వాడి





**కనిగిరి జనవరి 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం లోని విశ్రాంత పంచాయతీ కార్యదర్శి కీర్తిశేషులు షేక్ సత్తార్ కుమారుడు పెదహాజి మలన్ శ్రీమతి పర్వీన్ దంపతుల కుమార్తె నీహా, తెనాలి వాస్తవ్యులు సయ్యద్ జిలాని సాహెబ్, హలీమా దంపతుల కుమారుడు అబ్దుల్ ఖాదిర్ ల వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్ లో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, బోయిల్ల నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో పామూరు మండల నాయకులు యారవ శ్రీనివాసులు, షేక్ గౌస్ బాషా, షేక్ షంషూర్, చిన్న హాజీ మలన్, వెటర్నరీ డాక్టర్ మునీర్, అబ్దుల్, హెచ్ఎం రఫీ, తదితర బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

# కున్నూరులో జాతీయ బాలికల దినోత్సవం



**గోనెగండ్ల.జనవరి 24.(వార్తాప్రభ ప్రతినిధి) :**శుక్రవారం నాడు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గోనెగండ్ల మండలం పరిధిలోని కున్నూరు గ్రామ జడ్పీ హైస్కూల్లో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోనెగండ్ల సీఐ ఏ.గంగాధర్ హాజరై బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో మంచిగా రాణిస్తున్నారు అని తెలియజేశారు. బాలికల పురోభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే పథకాలను బాలికలు ఉపయోగించుకొని చదువుల్లో రాణించాలని కోరారు. అనంతరం వ్యాసరచనచిత్రలేఖన పోటీల్లో రాణించిన బాలికలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రావు , స్కూలు ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,గ్రామ సర్పంచ్ వెంకటేశు, ఎంపీటీసీ మద్దయ్య, ఎస్ఎంసి చైర్మన్ వెంకటరాముడు, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ రత్నమ్మ, గ్రామస్తులు వెంకటరమణ పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలబడిన ఉడతా హజరత్తయ్య

### పెద్దమల్లయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**చేజర్ల జనవరి 24 (వార్తాప్రభ)** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన భీమవరపు పెద్ద మల్లయ్య అనే వ్యక్తికి ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేసుకోవడం జరిగినది. అయితే తెలుగుదేశం పార్టీ గొల్లపల్లి గ్రామ సీనియర్ నాయకుడు 24 ఎల్ గొల్లపల్లి కాలువ అధ్యక్షులు ఉడతా హజరత్తయ్య వారికి అండగా నిలిచారు. పేదరికంతో వృద్ధాప్యంలో ఉన్న వృద్ధుడికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరు గిరినాయుడు సహకారంతో భీమవరపు పెదమల్లయ్యకి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 1,20,583 రూపాయల చెక్కును గొల్లపల్లి ఉడత హజరత్తయ్య చేతుల మీదుగా అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు అందరూ నాయకుడంటే ఇలా ఉండాలి అంటూ మానవత్వం చాటుకున్న ఉడతా హజరత్తయ్యను పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం





**చేజర్ల జనవరి 24 (వార్తాప్రభ)** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండలంలోని మాముడూరు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆత్మకూరు సిడిపిఓ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ సురేఖ శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించడం జరిగినది. అలాగే మాముడూరు గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల నందు కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు గుడ్డు తెచ్చి బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్ మాస్టర్ కే శ్రీనివాసులు ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఎస్కే.జమీల పాఠశాల ఉపాధ్యా యులు వెంకటేశ్వర్లు సుగుణమ్మ లక్ష్మమ్మ వజీద్ అంతుల్ మహిళా సంరక్షణా కార్యదర్శి మమత మరియు అంగన్వాడీ టీచర్లు ఆర్.నిర్మల జమీల బేగం పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి శాంతి కళ్యాణం




**జగ్గయ్యపేట జనవరి 24 (వార్త ప్రభ )** జగ్గయ్యపేట పట్టణం లోని నకాసి బజార్లో వెంచేసి ఉన్న దుర్గా అమ్మవారి గుడి వద్ద శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వాముల శాంతి కళ్యాణం ఈ రోజు శనివారం సాయంత్రం ఏడు గంటలకు నిర్వహిస్తున్నట్లు రంగుల శ్రీను గురుస్వామి దీక్ష భక్త బృందం తెలియజేశారు. పట్టణంలోని ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సకల సిరి సంపదలతో ఉండాలని, పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వాముల శాంతి కళ్యాణం రంగుల శ్రీను గురు స్వామి దీక్ష భక్తబృందం ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు ఆలయ అర్చకులు మర్రిబోయిన సూరి బాబు, మర్రిబోయిన ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు. మరియు ఎన్ వి స్వామి రేపల్లె వారిచే భజన కార్యక్రమం కలదని కావున నియోజకవర్గం లోని దీక్ష స్వాములు, పట్టణ ప్రజలు అమ్మవారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. దీక్ష స్వాముల కోసం బిక్ష ఏర్పాటు చేయడం జరిగిందని. అమ్మవారి కళ్యాణం కోసం ధనధాన్య వస్తురూపేనా ఎవరైనా సహాయం చేయదలుచుకుంటే రంగుల శ్రీను గురుస్వామి ఫోన్ నెంబర్ 9390125237 పై సంప్రదించాలని వారు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కలిదిండి జనవరి 24 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కైకలూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, బందా యాకోబు కుటుంబ ఆహ్వానం మేరకు కలిదిండి మండలం,చిన తాడినాడ సి బి సి ఎన్ సి చర్చ్ నందు జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు ఇశ్రాయేలు- దీప్తి శిరీష"లను ఆశీర్వదించారు. వీరితోపాటు కలిదిండి మండల వైస్ ఎంపీపీ కుసంపూడి కనకదుర్గ రాణి(బుజమ్మ),సాగిరాజు సూర్య నారాయణ రాజు( చిన్నబ్బాయి రాజు), చిన తాడినాడ గ్రామ సర్పంచ్ గండికోట ఏసుబాబు, జంపన చిన రాము, వైస్ సర్పంచ్ యాళ్ల స్టీఫెన్సన్,శీలం ప్రసాద్, తాడినాడ నల్ల రాజు, మోరా దయ, యళ్ల రత్న రాజు, గొల్ల మరియా రాజు, యాళ్ల సువర్ణ రాజు, కొర్రె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అమర్ విభిన్నం...అటు సినీ ఇండస్ట్రీ... ఇటు హిందూ ధర్మ పరిరక్షణ

- సందేశాత్మాక చిత్రాల సృష్టి అమర్ నైజం...
- ధర్మ కార్య ట్రస్ట్ పేరిట అమర్ చేసిన ఆధ్మాత్మిక కార్యక్రమాలెన్నో...








అటు సినీ ఇండస్ట్రీలో సందేశాత్మక ఫిల్మ్ పాటు... ఇటు హిందూ ధర్మ పరిరక్షణకు ఆయన కృషి చేస్తున్నారు. ఆయనే గుడ్లవల్లేరు మండలం కౌతవరానికి చెందిన చల్లపల్లి అమర్ ప్రసాద్. కేవలం వినోద్మాతక సినిమాలే కాకుండా సందేశాత్మక చిత్రాలతో పాటు ప్రజలకు ఉపయోగపడే డాక్యుమెంటరీలను సమాజానికి అందిస్తున్నారు. అమర్ మాటల్లో... ధర్మ కార్య ట్రస్ట్ పేరిట పల్లెల్లోని కుంతీదేవి పండగలు, వినాయక చవితి, శ్రీరామనవమి, గంగానమ్మ సంబరాలు, దుర్గాదేవి సంబరాలు ఆధ్మాత్మిక కార్యక్రమాలను దళిత వాడల్లో అమర్ నిర్వహిస్తున్నారు. పేద వేద పండితులతో పాటు వేద పాఠశాలల్లో విద్యార్థులకు కరోనాలో సైతం బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించి విపత్కర పరిస్థితుల్లో పోషించారు. సనాతన ధర్మం వైపు ప్రపంచ దేశాలన్నీ మన వైపు చూస్తున్నాయి. కానీ ఇక్కడ మన పిల్లలు వాట్ ఈజ్ వినాయక చవితి అనే స్థితికి వచ్చారు. వారికి కేవలం తెలుగు సంప్రదాయంతో పాటు సనాతన ధర్మాన్ని కాపాడే విధంగా కృషి చేయకపోతే రాబోయే రోజుల్లో దేవుడు తెలియని భయంకర పరిస్థితుల్లో పిల్లలు ఉండే ప్రమాదం ఉంది. కేవలం డబ్బు సంపాదించటంపైనే దృష్టి పెట్టకుండా... ఆ వచ్చిన మొత్తంలో కొంత మేరకు సనాతన ధర్మానికి వినియోగించాలి. పేదలకు మెరుగైన దానం చేయాలి. మన సనాతన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడకపోతే ఆ తర్వాత వచ్చే తరానికి ఆ ఆనవాళ్లే కనబడకుండా పోతాయి.

**మహానీయుల చేతుల మీదుగా అవార్డులు...** బాలీవుడ్ హీరో అమితాబ్ చేతుల మీదుగా నంది అవార్డు అమర్ అందుకున్నారు. యండమూరి నవలలపై చేసిన డాక్యుమెంటరీకి సుప్రీం హీరో చిరంజీవి చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో పాటు నగదు బహుమతిని పొందటం జరిగింది. డాక్యుమెంటరీల మేకింగ్లో ప్రతిభను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభ త్వం నుంచి 1994లో రెండు, 1997లో ఒకటి, 2000లో ఒకటి, 2012లో రెండు నంది అవార్డులు వచ్చాయి. నిర్మాత చల్లపల్లి అమరప్రసాద్ స్వగ్రా మం కౌతవరం. అదే గ్రామానికి చెందిన నవరస నటనా సార్వభౌమ కైకాల సత్యనారాయణ చరిత్రపై ఆయన బతికి ఉండగానే డాక్యుమెంటరీని కూడా అమరప్రసాద్ నిర్మించారు. సినీ నటుడు సునీల్ హీరోగా అతడే ఆమె ప్రియుడు అనే సినిమాను యండమూరి వీరేంద్రనాథ్ దర్శకత్వంలో నిర్మించారు. యండమూరి దర్శకత్వంలోనే నిర్మించిన దుప్పట్లో మిన్నాగు సినిమాకు సినీ హీరో చిరంజీవి చేతుల మీదుగా అవార్డును కూడా అమరప్రసాద్ అందుకున్నారు. 1o1ఓటీటీ వెబ్ సిరీస్ ను కూడా ఆయన రూపొందించారు. అమెరికన్ యూనివర్సిటీ వారు అమర ప్రసాద్ డాక్యుమెంటరీల సేవలను గుర్తించి డాక్టరేట్ను ఇచ్చారు. 20మందికి నేత్ర శస్త్ర చికిత్సలను చేయించారు. అమ్మ చిరంజీవమ్మతో పేద విద్యార్థుల్లో మేటి అయిన వారికి నగదు ప్రోత్సాహకాలతో పాటు పేద క టుంబాల వారికి అనేక సహాయ సహకారాలు చేస్తున్నానని' అమర ప్రసాద్ అంటున్నారు.

## పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పెన్మచ్చ వర్మ కి ఘన నివాళులు




**విజయవాడ పశ్చిమ జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత మాజీ ప్రధాని కార్యదర్శి దివంగత పెన్మచ్చ వర్మ కి తెదేపా నాయకులు శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఆయన ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థానిక శివాలయం సెంటర్లో వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసిన మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్మ తెదేపా బలోపేతం కోసం వర్మ చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూనప రెడ్డీ నాగ భూషణం, పత్చవ మల్లి, చుంద్రు అఖిల్ చౌదరి, సాధు పవన్, బ్రహ్మరెడ్డి, మహేష్, అడపా లక్ష్మణ్ జానసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు.

బహుమతులు అందజేసిన ఎస్సై వి వెంకటేశ్వరరావు,ఎంపీటీసీ నీలి సుమన్.



**కలిదిండి జనవరి 24 (వార్తా ప్రభ)**కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం, కలిదిండిలో గల హైస్కూల్లో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కరుణకుమారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలిదిండి సబ్ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు, కలిదిండి ఎంపీటీసీ నీలి సుమన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి చాన్ భాష, ఆర్ శ్రీలత, వి నాగమణి, కే హేమ నాగమణి, పర్వీన్ సుల్తానా, స్నేహ జీవ సుందరి, షేక్ నజీరా, జి రాజేశ్వరి, వై శ్రీదేవి, వై ప్రభావతి, వై విజయలక్ష్మి, ఎస్ సూర్య కళావతి, కే విజయ సుజాత, షేక్ అబీద బేగం, కే విజయ కుమారి, వి రామలక్ష్మి హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయిలో లుంబిని విద్యార్థుల ప్రతిభ



**చేజర్ల జనవరి 24 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఎమ్ఎమ్టిఎస్ఈ పరీక్షలో టాప్ టెన్ లో లుంబిని విద్యాలయం విద్యార్థులు కె.వర్షిణి, పి.ప్రణతి లకు నిలిచారు.ఆ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాద్యాయు లు మరియు లుంబిని యాజమాన్యం విధ్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## గోనెగండ్లలో సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ నిర్వహణ



**గోనెగండ్ల. జనవరి 24. (వార్తాప్రభ ప్రతినిధి) :**శుక్రవారం నాడు మండల కేంద్రమైన గోనెగండ్లలో సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ వారు శ్రీ నీలకంఠేశ్వర దేవాలయం సమీపంలోని కళ్యాణ మండపం నందు సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోనెగండ్ల సీఐ గంగాధర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల భద్రతకు చట్టం ప్రకారం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా డ్రైవర్లు రవాణా భద్రత రోడ్డు భద్రత నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఈ సందర్భంగా సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు అన్వర్ భాష మాట్లాడుతూ డ్రైవర్ల అందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి పోరాడితేనే తమ హక్కులు డిమాండ్లు సాధించుకోగలమని ప్రభుత్వ రాయితీలు సాధించుకోగలమని తెలిపారు. అనంతరం సీనియర్ డ్రైవర్లను సిఐ గంగాధర్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇషాక్, కోడుమూరు సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవేంద్ర, దేవనకొండ సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇజాజ్, కర్నూలు సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్, గోనెగండ్ల సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుట్ట ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా ఖాద్రి,సెక్రటరీ మస్తాన్వలి, జాయింట్ సెక్రెటరీ వలి, ట్రెజరీ మోసిన్, కార్యవర్గ సభ్యులు గజేంద్ర, చంద్రశేఖర్, సుంకన్న, ఉత్తేజ్, వలి, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే హెల్మెట్ బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి- టౌన్ సిఐ పి కృష్ణ.

ఆటో ఫైనాన్స్ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.



**కైకలూరు జనవరి 24 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా ఎస్పీ కె. శ్రీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్,ఏలూరు డిఎస్పీ శ్రీ శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు టౌన్ లో దొంగతనాలు మరియు ఇతర నేరాలను నిరోధించాలని ముఖ్య ఉద్దేశంతో కైకలూరు టౌన్ సిఐ పి కృష్ణ మరియు టౌన్ ఎస్ఐలు డి వెంకట్ కుమార్ మరియు ఆర్ శ్రీను లు ఈరోజు కైకలూరు పోలీస్ స్టేషన్ నందు కైకలూరు టౌన్ లో ఉన్న ఆటోఫైనాన్స్ షాప్ యజమానులు అందరితో సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి సమావేశమును నిర్వహించినారు.నేర నిరోధంలో సి, సి.టి.వి యొక్క ఉపయోగాల గురించి వివరించి అన్ని ఆటోఫైనాన్స్ షాపుల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా,కైకలూరు టౌన్ నందు పైలట్ ప్రాజెక్టు వర్క్ గా కైకలూరు టౌన్ పోలీస్ వారు టౌన్ అంతా కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు ఏర్పాటుకు ఆటోఫైనాస్ షాప్ యజమాని యొక్క సహాయ సహకారాలు అందించాలని చెప్పి కోరడమైనది.ఈ కార్యక్రమంలో ఆటోఫైనాన్స్ షాప్ యజమానులు కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.కైకలూరు టౌన్ పోలీస్ వారు కైకలూరు టౌన్ నందు సీసీ కెమెరాలు ఒక పైలట్ ప్రాజెక్టు వర్కుగా చేయాలని ఉద్దేశంతో ఉన్నందున ప్రజలందరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు తగిన సహాయ సహకారాలు అందించి నేరాలు జరగకుండా ఉండేలాగా కృషి చేయాలని తెలియ చేసినారు.అదేవిదంగా రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా కైకలూరు లో 25-01-2025 న గార్డెన్ నుండి ట్రావెల్స్ బంగ్లా వరకూ హెల్మెట్స్ బైక్ ర్యాలీ ఉన్నందున ర్యాలీ నీ జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## నేడు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి కి పంచమృతాలతో అభిషేకం

**జగ్గయ్యపేట జనవరి 24 (వార్తప్రభ)** పట్టణంలోని విజయవాడ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం నందు శనివారం ఏకాదశి పురస్కరించుకుని పంచమృతాలతో అభిషేకం నిర్వహించబడునని, భక్తులందరూ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు శ్రీరంగం శ్రీనివాసాచార్యులు తెలియజేశారు.

## ట్రాఫిక్ పోలీసులూ కాస్తఆలోచించండి.....

# ముఠా మేస్త్రులది, ముఠా కూలీలాదీ విలువైన ప్రాణాలే

- ద్విచక్ర వాహనాల వెంట పడుతున్న శ్రద్ధ,బాధ్యత ట్రక్కు ఆటోలపై పెట్టండి
- ఓవర్ లోడుపై కూర్చుని ప్రాణాలు గాల్లో దీపంలా సర్కస్ ప్రయాణం నిలువరించండి



(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెల్మెట్ లేకుంటే జరిమానా విధించి ద్విచక్ర వాహనాల చోదకులను భయపెట్టో.. కుటుంబ భాద్యతలు గుర్తు చేసో అందరూ హెల్మెట్ వాడాలనే అవగాహన కల్పించడంలో నూటికి 50 శాతం ఫలితాలు సాధించిన ట్రాఫిక్ పోలీసుల కృషి అభినందనియమే... రాష్ట్ర వ్యాప్తంగా హెల్మెట్ వినియోగదారుల అవగాహన సదస్సులు నిర్వహించడం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా (ప్రయాణికుల భద్రత కాదు) మసోత్సవాలని ఘనంగా ప్రారంభించిన అన్ని విభాగాల ఉన్నత స్థాయి అధికారుల సమిష్టి కృషితో హెల్మెట్ వాడకంపై చాలావరకు గణనీయంగా మార్పు తెచ్చారు. లక్షలాది మంది ద్విచక్ర వాహనాల చోదకులకు కోట్లాది రూపాయలు జరిమానా విధించినట్టు అధికారులు గొప్పగా చెప్పుకొన్నా గాని ఒక్క హెల్మెట్ అంశంపై దృష్టి కేంద్రీకరించకుండా ట్రక్కు ఆటోలపై కూడా ఓ కన్నేసుంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విజయవాడ నగరంలో ట్రాఫిక్ పోలీసులు జరిమానా మేళా కార్యక్రమంతో పాటుగా ట్రక్కు ఆటోల ఓవర్ లోడులు... ఆ లోడులపై ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా ముఠా కూలీలు ప్రయాణం ప్రమాదపుటంచుల్లో యదేశ్చగా సాగుతోంది. ముఖ్యంగా గొల్లపూడి మహాత్మా గాంధీ కమర్షియల్ కాంప్లెక్స్ నుండి అపరాలు, నిత్యావసర సరుకులు,ఔషధాలు,అన్నిరకాల వస్తువులు చిట్టినగర్ సొరంగం మార్గాన పాతబస్తీలోకి రవాణా చేస్తున్నారు.ఆటోలో ఓవర్ లోడు పై ముఠా కూలీలు, ముఠా మెస్త్రులు కూర్చుని గమ్యం చేరుతున్నారు. అలాంటి ప్రయాణం చేస్తున్న వారికి ఎలాగున్న చూచేవారికి వణుకు పుడుతుంది. ట్రాఫిక్ పోలీసులు అలాంటి వారివైపు కన్నెత్తి చూడ్డం లేదనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. అయ్యయ్యో..ఆటోపై కూర్చిన్న వారు కిందపడితే వారి ప్రాణాలు గాల్లో కలిచి పోతాయని దారెంట చూపరుల గుండెల్లో గుబులు రేగుతోందే గాని ట్రాఫిక్ పోలీసులు మాత్రం ఇలాంటి వారి సాహసోపేత ప్రయాణాన్ని నిలువరించలేకపోతున్నారనే అపవాదు మోయాల్సి వస్తోంది. నగర ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు,ట్రాఫిక్ పోలీసులు ఈ ప్రమాదకర ప్రయాణాలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఏదైనా ప్రమాదం జరిగాక అయ్యో పాపం అనుకోకుండా.. ముందుగానే ఇలాంటి వాటిని నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కొండపల్లి పట్టణ సమస్యలు పరిష్కరించండి

- మున్సిపల్ కమిషనర్ కు బీజేపీ మహిళా నేతల విజ్ఞప్తి



**ఇబ్రహీంపట్నం, జనవరి 24 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి పురపాలక కమిషనర్ బి.రమ్య కీర్తనను బీజేపీ కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన తరువాత తొలిసారి కలిసి పట్టణ సమస్యలపై చర్చించారు. ఇబ్రహీంపట్నంలో ఆక్రమణల తొలగింపు, వ్యాపారుల ఇబ్బందులు, పలు సమస్యలను ఆమె కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కమిషనర్ ను కలిసిన వారిలో బీజేపీ మహిళా నాయకులు నాగమణి, భవాని, కుమారి, కల్పన ఉన్నారు.

# డబ్బు పెట్టు ఉద్యోగం పట్టు

నిరుద్యోగులను మోసం చేస్తున్న దళారులు
మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు, దళారు చేతుల్లో మోసపోవద్దు అంటున్న అధికారులు




**మచిలిపట్నం జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం కృష్ణాజిల్లాలో ప్రతి సంవత్సరం యువతి ,యువకులు వేల సంఖ్యలో గ్రాడ్యుయేషన్ లో ఉత్తీర్ణత సాధించి డిగ్రీ పట్టా పొందుతున్నారు. పారిశ్రామికంగా ఎక్కువ ఉద్యోగ అవకాశాలు లేని కృష్ణాజిల్లా మచిలీపట్నం లో వ్యవసాయ రంగం పైనే యువత ఎక్కువగా ఆధారపడాల్సి వస్తుంది. లక్షల్లో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేయలేని యువత ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తే తమ జీవితం సెటిల్ అవుతుందని ఆశతో ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటారు. ఈ మధ్యకాలంలో మచిలీపట్నం కు కేంద్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలను మంజూరు చేసింది. పరిపాల సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలో 142 పోస్టుల ఉద్యోగ నియామకాల ప్రకటన యువతలో ఆశను పెంచాయి.ఉద్యోగాలు లేని యువతీ ,యువకులు ఉద్యోగం సాధిస్తే ఆనందంగా జీవితాన్ని గడపవచ్చని లైఫ్ లో సెటిల్ అవ్వచ్చని భావిస్తున్నారు. ఉద్యోగం సాధించడానికి కొంతమంది కష్టపడి చదువుతున్నారు. మరి కొంతమంది దొడ్డిదారిలో ఉద్యోగాలు సంపాదించాలని చూస్తున్నారు. ఇదే అదును చూసుకొని నిరుద్యోగ యువతీ, యువకులను దళారులు మోసం చేస్తున్నారు.మచిలీపట్నంలో ఉన్న మెడికల్ కళాశాలలో 142 పోస్టులు నియామకాలకు నిన్న చివరి రోజు కావడంతో వేలాదిమంది నిరుద్యోగులు, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఇదే మంచి తరుణంగా భావిస్తున్న దళారులు, ఉద్యోగం లేని నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్నారు. ఒకవైపు 142 ఉద్యోగ నియామకాలు జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా నియామకాలకు దరఖాస్తులు స్వీకరించారు. అయితే ఇది పూర్తిగా నిష్పక్షపాతంగా కృష్ణాజిల్లా అధికారులచే మెరిట్ ప్రాతిపదికపై ఎంపిక చేయబడతాయి అని ప్రభుత్వ అధికారులు మొత్తుకుంటున్న ఇంకోవైపు కొంతమంది నిరుద్యోగులతో దళారులు లాబీయింగ్ కు పాల్పడుతున్నారు.ఒక్కొక్క ఉద్యోగానికి కి దాదాపు 5 లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని సమాచారం. ఇప్పటికే కొంతమంది ఉద్యోగం పొందడానికి మధ్యవర్తులకు, దళారులకు అడ్వాన్సులు కూడా ఇచ్చారు అని తెలుస్తోంది . నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేస్తున్న వారిలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ కొంతమంది దళారులు తమకు చాలా మంది పెద్ద వాళ్లతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయంటూ, నీకు ఉద్యోగం గ్యారెంటీ మేము ఎంత చెప్తే అంత అని నిరుద్యోగులను నమ్మబలికిచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే నిరుద్యోగులు దళారుల ఇంటి వద్ద మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు ఇప్పించమంటూ పడికాపులు కాస్తున్నారు. నిరుద్యోగులు పెట్టిన దరఖాస్తుల జిరాక్స్ లు కూడా వారి చేతికి ఇచ్చారనీ తెలుస్తుంది. నిరుద్యోగుల ఆశను , పేదరికాన్ని బలహీనతగా తీసుకొని కొంతమంది దళారులు ఒక్కొక్కరి దగ్గర నుండి ఉద్యోగానికి లక్షలలో వసూలు చేస్తున్నారని వినికిడి.ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వ మెడికల్ కళాశాల కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు మెరిట్ ప్రాతిపదికనే ఇచ్చే విధంగా నిష్పక్షపాతంగా, పారదర్శకతతో ఉద్యోగ నియమకాలు చేపట్టాలని కోరుకుంటున్నారు. ఉద్యోగం ఇప్పిస్తానంటూ నిరుద్యోగులను మోసం చేసే దళారులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ విషయం లో రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉద్యోగం పొందడానికి పూర్తిగా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయాలని కోరుతున్నారు. అలా జరిగిన రోజున ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో పారదర్శకం పట్ల నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా పూర్తి ట్రయిల్ రన్ పరిశీలించిన అధికారులు





**విజయవాడ పశ్చిమ జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రేపు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగబోవు గణతంత్ర దినోత్సవ వేడుకల పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వారకాతిరుమల రావు, పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మిశా, ఇతర శాఖల అధికారులతో కలిసి స్టేడియంలో జరుగబోవు గణతంత్ర దినోత్సవ వేడుకల పూర్తి ట్రయిల్ రన్ ను పర్యవేక్షించారు. స్టేడియంలో కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లపై, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులుకు ఆదేశాలు జారి చేశారు. అనంతరం పోలీస్ పరేడ్ ను, శకటాల ప్రదర్శన మరియు మొత్తం పూర్తి ట్రయిల్ రన్ పర్యవేక్షించి అధికారులకు తగు సూచనలును జారీచేయడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ.... 26 వ తేదిన స్టేడియం లో జరుగబోవు గణతంత్ర వేడుకల సందర్భంగా అన్ని శాఖల సమన్వయంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి , ప్రజా ప్రతినిధులు, న్యాయమూర్తులు, వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, స్వాతంత్ర సమరయోధులు పాల్గొంటారు, ఈ నేపధ్యంలో లా %డ% ఆర్డర్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్ మరియు అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయడానికి పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ మళ్ళింపులు వుంటాయి, ఈ కార్యక్రమమునకు సుమారు 5000 మంది స్కూల్ విద్యార్థులు హాజరవుతారు. వీటికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది. లా , ఆర్డర్, ట్రాఫిక్, సెక్యూరిటీ మొదలగు విభాగాల నుండి మొత్తం 1600 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ఈ బందోబస్త్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వారకాతిరుమల రావు, పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , డి.ఐ.జి. శ్రీమతి బి.రాజకుమారి , జిల్లా కలెక్టర్ జి.లక్ష్మిశా , పోలీస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు మరియు జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా భీమ్ సేన్ ప్రెస్ క్లబ్ ఎన్నిక

- అధ్యక్షుడుగా పూనెం రమేష్
- ప్రధాన కార్యదర్శిగా డేగల కృష్ణ ప్రసాద్
- కోశాధికారిగా కర్నె బాబురావు



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మణుగూరు, శుక్రవారం భీమ్ సేన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పూనెం రమేష్ , ప్రధాన కార్యదర్శిగా డేగల కృష్ణ ప్రసాద్ ,కోశాధికారిగా కర్నె బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పూనెం రమేష్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడవ సంవత్సరం తమ వెంటనడుస్తున్న భీమ్ సేన ప్రెస్ క్లబ్ సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. అన్ని విధాలుగా అందరినీ కలుపుకొని నడుస్తున్నానని తనను అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం ప్రధాన కార్యదర్శి డేగల, కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై కొందరు ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీతభత్యాలు లేక పోయినా ఒక ప్యాషన్ తో జర్నలిజంలోకి వచ్చి కుటుంబాలను సైతం వదిలి ప్రజాశ్రేయస్సే కోసం పాటుపడే జర్నలిస్టులపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. క్లబ్ లో ఉన్న ప్రతి విలేకరిని చిన్న, పెద్ద పేపర్ అనే తారతమ్యం చూపించకుండా అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తామని, ప్రెస్ క్లబ్ లు ,యూనియన్ లకు అతీతంగా ప్రతి జర్నలిస్ట్ ల సమస్యలపై పోరాడుతామని, సమాజంలో విలువలతో కూడిన జర్నలిజం చేస్తామని అన్నారు. అలాగే ప్రెస్ క్లబ్ లోని సభ్యులందరూ క్లబ్ యొక్క నియమ నిబంధనలను పాటించాలని ప్రెస్ క్లబ్ నియమ నిబంధనలను అతిక్రమించిన వారు ఎంతటి వారైనా క్లబ్ నుండి తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. విలేకరుల కోసం ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేసి క్లబ్ లో ఉన్న సభ్యులకు విపత్కర పరిస్థితుల్లో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తనపై నమ్మకం ఉంచి మరల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాణి రిపోర్టర్ డేగల సురేష్, ప్రజా అక్షరం రిపోర్టర్ కిషోర్ , చలనం రిపోర్టర్ నాగేంద్ర, కొమరం భీమ్ రిపోర్టర్ సోడె రవి, ప్రతినిధి రిపోర్టర్ సతీష్, నేటి ప్రజావాణి రిపోర్టర్ , విజయభాస్కర్ , క్రైం కౌంటర్ రిపోర్టర్ యం, కిషోర్ ,ప్రజాపశ్న , సూర్యోదయ వార్త , జర్నలిస్టు పవర్, ప్రజాగలం, సూర్య దిశ , మన నేటి తెలంగాణ రిపోర్టర్లు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి

**విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్**





**విజయవాడ పశ్చిమ జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ జనవరి 25, 2025న తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం లో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల ఏర్పాట్లను, జనవరి 26, 2025న ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కమిషనర్ అన్నారు. వేడుకలకు వచ్చే ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించే వేడుకల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని ఇంచార్జ్ కమిషనర్ అన్నారు.

# మచిలీపట్నం కేడీసీసీ బ్యాంకు సందర్శించిన తెలంగాణ అధికారులు

- పనితీరును వివరించిన కేడీసీసీ సీఈవో శ్యామ్ మనోహర్





**మచిలిపట్నం జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రం కు చెందిన జిల్లా బ్యాంక్ అధికారులు మచిలీపట్నం కృష్ణా జిల్లా కోపరేటివ్ బ్యాంకు ను సందర్శించారు. కోపరేటివ్ సొసైటీ వ్యవస్థాపక బ్యాంకులకు కేంద్రమైన మచిలీపట్నం కేడీసీసీ బ్యాంక్ యొక్క పనితీరును , రుణ విధానాన్ని స్టడీ చేయడానికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన హైదరాబాద్ కేడీసీసీ బ్యాంక్ సీఈవో భాస్కర సుబ్రహ్మణ్యం,ఇతర ఉన్నత అధికారులు శుక్రవారం కృష్ణాజిల్లా సహకార కేడిసిసి బ్యాంక్ కార్యాలయాన్ని సందర్శించారు.తెలంగాణ రాష్ట్రం కు చెందిన హైదరాబాద్ కెడిసిసి బ్యాంక్ సీఈఓ ఇతర ఉన్నత అధికారులకు మచిలీపట్నం కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్ మనోహర్ బ్యాంకు పనితీరును వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కేడీసీసీ బ్యాంక్ సిఈఓ భాస్కర సుబ్రమణ్యం మాట్లాడుతూ సహకార బ్యాంకు విధానానికి పేరు గల కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ పనితీరును అవగాహన కోసం ఉన్నతాధికారులతో సందర్శించామని అన్నారు.మచిలీపట్నం సహకార బ్యాంకు పని తీరు సహకార రంగమునకు ఇతర బ్యాంకులకు ఆదర్శమని, త్వరలో ఇదే విధానాన్ని తెలంగాణ సహకార బ్యాంక్ విధానం లో ప్రవేశపెడతామని అన్నారు. కేడీసీసీ బ్యాంక్ సందర్శనలో చాలా విషయాలు అవగాహన కలిగించాయని అన్నారు. సహకార బ్యాంకు సందర్శనకు సహకరించిన మచిలీపట్నం కెడిసిసి ముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్యామ్ మనోహర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫణి శ్రీరామ్ హైదరాబాద్ కేడిసిసి జనరల్ మేనేజర్, ప్రభాకర్ రెడ్డి జనరల్ మేనేజర్, సతీష్ రెడ్డి డిజిఎం, కిరణ్ కుమార్ డీజిఎం, నాగ అంజలి డీజిఎం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కు ఘన స్వాగతం పలికిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలిపట్నం జనవరి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకొని వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన మంత్రి కొల్లు రవీంద్ర వేలకోట్ల పెట్టుబడులు, పదుల సంఖ్యలో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకుని రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గారు ఘన స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను వివరించి, మైక్రో సాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ లాంటి ప్రముఖులతో ఒప్పందాలు చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలనే తపన, మన రాష్ట్రంలోని మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలనే చంద్రబాబు గారి ఆశయం అజరామరం అన్నారు. బ్రాండ్ ఏపీ నినాదంతో సాగిన దావోస్ పర్యటన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారి లాంటి తపన కలిగిన నాయకులను చూస్తుంటే మనసు ఉప్పొంగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# పదవిలో ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల్లో ఉన్నప్పుడే ప్రజా ప్రతినిధులపై గౌరవం పెరుగుతుంది

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**



**నిజాంపేట్ జనవరి 24 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ చివరి సర్వసభ్య సమావేశానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ..... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారి మార్గదర్శకత్వంలో, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి సంపూర్ణ మద్దతుతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృద్ధి పరచామని అన్నారు. పదవీకాలం అనేది తాత్కాలికమని, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై ప్రజల్లో ఉన్నప్పుడే రాజకీయంగా వివిధ స్థాయిలో ఎదగగలమని అన్నారు. ప్రజా ప్రతినిధి అంటే పదవులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజాసేవకై పాటుపడాలన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు నుంచి కార్పొరేటర్లుగా పనిచేసి ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్న పాలకవర్గం సభ్యులకు నా శుభాకాంక్షలు. రానున్న రోజుల్లో కూడా కార్పొరేషన్ అభివృద్ధికై అందరూ పనిచేయాలన్నారు. అనంతరం నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికై అహర్నిశలు కృషిచేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సేవల గురించి పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ మంచినీటి కొరతతో అల్లాడిన నిజాంపేట్ కార్పొరేషన్ కు కేసీఆర్ మానస పుత్రిక అయిన "మిషన్ భగీరథ" ద్వారా నీటి ఎద్దడిని తీర్చేందుకు ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికీ మరువలేమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక విజన్ తో పనిచేసే విజనరీ నాయకులు, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అని అన్నారు. ఇంట్లో ఎవరైనా కాలం చేస్తే దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఇక్కడి నుంచి కూకట్ పల్లి వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండేది, కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైకుంఠధామాల నిర్మాణంతో ప్రజల కష్టాలను తీర్చిన గొప్ప నాయకులు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సాబేర్ అలి, మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు, కో- ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం

**డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్**





**దంతాలపల్లి జనవరి 24 (వార్తా ప్రభ)**ఇందిరమ్మ రాజ్యంలోనే అన్ని వర్గాలకు సంక్షేమం చేకూరునని డోర్నకల్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పనిచేస్తుందన్నారు. దానిలో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్లు ఉచిత కరెంటు ,500 రూపాయలకే వంటగ్యాస్ 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీని అమలు చేయడం జరిగిందని, తెలిపారు. రైతుల రుణమాఫీకి 32 వేలకోట్ల బడ్జెట్ ను కేటాయించగా, 21 వేల కోట్ల రూపాయలు ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని, మరో 11 వేల కోట్లు , రాష్ట్ర బడ్జెట్ సర్దుబాటు చేసి త్వరలోనే విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రజలు ఎవరు కూడా ప్రతిపక్షాలు చెప్పే మాటలకు ప్రలోభాలకు గురి కావద్దని చెప్పారు. గత బి ఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, నిరుపేద కుటుంబాలకు ఒక డబల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వకుండా, పేద ప్రజల్ని మోసం చేసిందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి, నేటి వరకు బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధే ఏకైక లక్ష్యంగా దృష్టిలో ఉంచుకొని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రతి ఏటా నియోజకవర్గానికి 3500 ఇండ్లను ప్రతి , లబ్ధిదారులకు అందజేయుటకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడవకముందే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు ప్రతి ఏటా 12 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, మొదటి విడతలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి గ్రామసభలను ఏర్పాటుచేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్ డిప్యూటీ తహశీల్దార్ శ్రీలత ఎంపీడీవో వివేక్ రామ్ ఎంపీ ఓ అప్సర్ పాష, అగ్రికల్చర్ ఏ ఈ ఓ మురహరి దీక్షిత్ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఫీల్డ్ అసిస్టెంట్ నాగయ్య ఏఎన్ఎం గంధసిరి అనూష ఆశ వర్కర్లు కొండ స్వర్ణలత, గుమ్మడవెల్లి సుజాత, అంగన్వాడి టీచర్లు, పొద్దుటూరి పద్మ గుమ్మడవెల్లి స్వరూప కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ గాని సైదులు సందు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పించాలి

**విద్యా భారతి ఏపీ సెక్రటరీ జిగురు ప్రతాప్ సింహ శాస్త్రి**




**విజయవాడ పశ్చిమ జనవరి 24 : (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురంలో ఉన్న విజ్ఞాన విహార ఇంగ్లీష్ మీడియం పాఠశాల మూడవ వార్షికోత్సవ వేడుకలు స్థానిక ఎస్ కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. విద్యా భారతి ఏపీ సెక్రటరీ జిగురు ప్రతాప్ సింహ శాస్త్రి, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ మంగళగిరి రవీంద్రనాథ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతాప్ సింహ శాస్త్రి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులకు ఉన్నత విద్యతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలు తెలియజేయాలన్నారు, దీని ద్వారా దేశం, సమాజం, కుటుంబాలు, మొదలైన వాటి గురించి వారికి అవగాహన వస్తుందన్నారు. మనం ఏ స్థాయిలో ఉన్న ఎక్కడికి వెళ్ళినా సంస్కృతి మూలాలు మరువకూడదని విద్యార్థులకు సూచించారు. సంస్కృతి సాంప్రదాయాలకు , ఆచార వ్యవహారాలకు భారతదేశం పుట్టినిల్లు అని.. అటువంటి వాతావరణానికి ఆచార వ్యవహారాల బోధనకు విద్యా భారతి పెద్దపీట వేస్తుందన్నారు. మానసికంగా దృఢంగా ఉండాలి ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ మంగళగిరి రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా, దృఢంగా ఉన్నప్పుడే చక్కని విజయాలు సొంతమవుతాయన్నారు. విద్యార్థులు మానసిక సమస్యలతో సతమతం అవ్వకుండా అవసరమైన కౌన్సిలింగ్ తీసుకొని చక్కని ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తల్లిదండ్రులు పిల్లలకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. చదువు ఆటపాటలతో పాటు శారీరక మానసిక దృఢత్వం కూడ చాలా అవసరం అని తెలిపారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. పలు విభాగాల్లోని ఉత్తమ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విజ్ఞాన విహార ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపల్ అన్నపూర్ణ పాఠశాల వార్షిక నివేదిక, విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ చిగురుపాటి నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిజిటల్ భద్రతకు అధిక ప్రాధాన్యత

- సైబర్ సెక్యూరిటీ నిపుణులు నితిన్ పాండే






**విజయవాడ పశ్చిమ, జనవరి 24:(వార్తా ప్రభ ప్రతినిధి)** డిజిటల్ యుగంలో వ్యక్తిగత సమాచార భద్రత అత్యంత కీలకమైన అంశమని, అందుకోసం ప్రతి వ్యక్తీ తగిన పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా కలిగిఉండాలని సైబర్ సెక్యూరిటీ నిపుణుడు నితిన్ పాండే అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, గూగుల్.ఓఆర్ జి సహకారంతో 'ఫ్యాక్ట్ చెకింగ్ ఇన్ డిజిటల్ ఏజ్' అంశం మీద రెండు రోజుల సదస్సు ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నితిన్ పాండే మాట్లాడుతూ డిజిటల్ సవాళ్ళను ఎదుర్కోవటం కోసం డీప్ ఫేక్ లు, నకిలీ వార్తలను గుర్తించగలిగిన నైపుణ్యం కలిగిఉండాలన్నారు. ఎథికల్ హ్యాకింగ్ ఇటీవల అధిక ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. తప్పుడు సమాచారం అంతర్జాలం ద్వారా విపరీతంగా వ్యాపిస్తోందని చెబుతూ, దాన్ని గుర్తించే విధానాన్ని అనేక ఉదాహరణలు, ప్రజెంటేషన్ల ద్వారా పాండే వివరించిన తీరు విద్యార్థులను డిజిటల్ భద్రత దిశగా చైతన్యవంతులను చేసింది. సైబర్ సురక్షా విధానాలను అనుసరించడం ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని అత్యంత భద్రంగా ఉంచుకోవచ్చన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల్లో సైబర్ భద్రత ప్రధానమైందని, ఇటువంటి అంశాల పట్ల విద్యార్థులను చైతన్యవంతులను చేసేందుకు తమ కళాశాల గూగుల్ డాట్ ఓ ఆర్ జి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్. రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి రవీంద్ర పాల్గొన్నారు.

# గీత కార్మికులను ఆదుకోండి - బీజేపీ జగ్గయ్యపేట



**జగ్గయ్యపేట జనవరి 24 (వార్తప్రభ)**మండల అధ్యక్షులు తిరుపతిరావు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ప్రొబిషన్ మరియు ఎక్సయింజ్ సీఐ బిక్కి గురవయ్య ని కలిసిన బీజేపీ నేతలు గీత కార్మికుల సమస్యలను పరిష్కారంచాలని వినతి పత్రం అందించారు. ముఖ్యంగా గీత కార్మికులకు ఇచ్చే ఐడి కార్డులను వెంటనే అందజేయాలి అని అలాగే తెలంగాణలో గీత కార్మికులకు ప్రభుత్వం ద్వారా వారికి సేఫ్టీ కిట్టు ఇస్తున్నారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా గీత కార్మికులకు సేఫ్టీ కిట్టు అందజేయాలి అని ప్రోహిబిషన్ ఎక్సైసిస్ సీఐ ద్వారా జిల్లా కలెక్టర్ కీ తెలియజేయాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట మండల అధ్యక్షులు పగిడిపర్తి తిరుపతిరావు, జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు యంపొంగు రాజా, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి భాను సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు షణ్ముఖ్,షేక్ సుభాని,యువనాయకుడు సోమిశెట్టి కరుణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతులమీదుగా దుబ్బరాజేశ్వరస్వామి జాతర గోడ ప్రతి ఆవిష్కరణ

**వేములవాడ, జనవరి 24: : (వార్తా ప్రభ ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లిలో ఈనెల 28 నుండి జరిగే శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి వారి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్ )ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ముందుగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను రాజన్న కండువా కప్పి సన్మానించారు.

## జయరాజు కు నివాళ్లులు అర్పించిన వై సిపి నేత తన్నీరు



పెనుగంచిప్రోలు, జనవరి 24 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండలం లోని తోటచర్ల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త పులగం వెంకటేశ్వర రావు, తండ్రి పులగం జయరాజు అనారోగ్య కారణంగా శుక్రవారం మరణించినారు, విషయాన్ని తెలుసుకుని వారి స్వగృహానికి వెళ్లి పార్థికదేహాన్ని సందర్శించి వై సిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనగంట్ల రాములమ్మ,కోటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు వేముల నాగేశ్వరరావు, కుటముక్కుల శ్రీనివాసరావు, రాష్ట్ర వై సిపి ఎస్ సి సెల్ కార్యదర్శి కన్నమాల శామ్యూల్, గింజుపల్లి శీను, నంబూరు రవి, శీలం, బిక్షలు,గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



కాకినాడ,జనవరి 24 (వార్తాప్రభ) : కాకినాడ రేచర్ల పేట మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ ఫండ్, సెంటర్ ఫర్ వరల్డ్ సొలిడారిటీ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మీపతి మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహించి సమాజంలో వారి పాత్ర మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. బాలికలపై సమాజంలో సానుకూల దృష్టి ఏర్పరచడం వారి హక్కులను కాపాడడం వంటి వాటిపై అవగాహన ప్రజలు ముఖ్యమని స్పష్టం చేశారు.అనంతరం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమంలో వ్యాస రచన,చిత్రలేఖనం వంటి పోటీ నిర్వహించారు. వివిధ తరగతుల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు.పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు సిబ్బంది శృతి ,మమత ,వరలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణశ్రీ ,ఏడబ్ల్యూ సి ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిడబ్ల్యూఎస్ సిబ్బంది కే వరలక్ష్మి ,ఈవివి లక్ష్మి పాల్గొన్నారు.

## పరిటాల రవి కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ,జనవరి 24 (వార్తాప్రభ) : ప్రజలను కుటుంబ సభ్యులతో సమానంగా ప్రేమించి సమాజం కోసమే జీవించిన మహా మనిషి స్వర్గీయ పరిటాల రవి అని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కొనియాడారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,మాజీ మంత్రి స్వర్గీయ పరిటాల రవి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే సౌమ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం సాహసోపేతమైన పోరాటం చేసిన బడుగు బలహీన వర్గాల నాయకుడు పరిటాల రవి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పరిటాల రవి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే సౌమ్య



నందిగామ,జనవరి 24 (వార్తాప్రభ) : దావోస్ పర్యటన ముగించుకుని ఏపీకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను గన్నవరం విమానాశ్రయం, ఉండవల్లి నివాసం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సౌమ్య తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం



కంకిపాడు,జనవరి 24 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన కంకిపాడు లోని జిల్లా పరిషత్ పాఠశాల నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ అన్నామణీ మాట్లాడుతూ బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత పై స్మార్ట్ ఫోన్లు వాడకం,వాటి యాప్ లో వినియోగం అవగాహన కల్పించారు. పాఠశాలల్లోనూ, బస్సు ప్రయాణాల్లోనూ బ్యాడ్ టచ్, గుడ్డు టచ్ అవగాహనలో పెట్టుకొని అసభ్యంగా ప్రవర్తించే వారిని పై ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, హెల్త్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి



కంకిపాడు,జనవరి 24 (వార్తాప్రభ) : ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో తోడ్పాటును ఇస్తుందని పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం గొడవర్రు గ్రామానికి చెందిన నీలం రజిత అనారోగ్యంతో బాధపడటంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 60 వేల రూపాయల చెక్కును బొడే ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, అనుమెలు ప్రభాకర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించండి - ఆర్టీవో ఎం పద్మావతి



నందిగామ,జనవరి 24 (వార్తాప్రభ) : అతివేగముగా వాహనములు నడపటం వలన అదేవిధంగా ఓవర్టెటెక్ చేయడం వలన ప్రమాదాలు జరుగుతాయని రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారిణి ఎం పద్మావతి అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని మునగచర్ల గ్రామంలో గల పర్వతనేని సుభాష్ చంద్రబోస్ డ్రైవింగ్ స్కూల్, అన్నపూర్ణ హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్లకు నియమాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో జగ్గయ్యపేట మోటార్ వాహన తనిఖీ అధికారి రాజు ఏసీ పి తిలక్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి వి ఎల్ నాయుడు, స్థానిక బ్రేక్ ఇన్స్పెక్టర్ ఎం పూర్ణిమ ,కార్యాలయ అధికారులు ప్రభాకర లింగం,బోస్ డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ సుభాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అదానీ గ్రూప్ ఏసీసీ అంబుజా సిమెంట్స్ స్టాల్ ప్రారంభం



కాకినాడ,జనవరి 24 (వార్తాప్రభ) : శరవేగంగా విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ నిర్మాణ రంగాలలో తమ ఉనికిని పెంపొందించుకోవడానికి ఒక ముఖ్యమైన ఎత్తుగడగా, ఏసీసీ అంబుజా సిమెంట్స్‌తో కూడిన అదానీ గ్రూప్ సిమెంట్ విభాగం కాకినాడ క్రెడాయిలో నిర్వహించిన ప్రాపర్టీ షోలో చురుకుగా పాల్గొంది.స్టాల్ ను కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ తదితరులు ప్రారంభించారు. బిల్డర్లు,రియల్టర్లు,ఆర్థిక సంస్థల నుండి గణనీయమైన దృష్టిని ఆకర్షించిన ఈ సంఘటనలు, సిమెంట్ పరిశ్రమలో నాణ్యత, ఆవిష్కరణ, స్థిరత్వం పట్ల తమ నిబద్ధతను ప్రదర్శించడానికి ఏసీసీ అంబుజా సిమెంట్స్‌లకు ఒక వేదికను తీసుకున్నాయి.అదానీ గ్రూప్, 2022లో హోల్సిమ్ భారతీయ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో ఇటీవల సిమెంట్ రంగంలోకి ప్రవేశించింది, భారతదేశ మౌలిక సదుపాయాల పెరుగుదల కారణంగా అధిక-నాణ్యత సిమెంట్ కోసం పెరుగుతున్న డిమాండును తీర్చడానికి దాని పాదముద్ర,సామర్థ్యాన్ని దూకుడుగా విస్తరిస్తోంది. క్రెడాయి కాకినాడ ప్రాపర్టీ షోలో, ఏసీసీ, అంబుజా సిమెంట్స్ నిర్మాణ పరిశ్రమ యొక్క విభిన్న అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన వారి విస్తృతమైన సిమెంట్ ఉత్పత్తులను హైలైట్ చేశాయి.అదేవిధంగా అదానీ గ్రూప్ యొక్క సిమెంట్ సంస్థలు పరస్పర వృద్ధిని పెంచే సంభావ్య సహకారాలు, భాగస్వామ్యాల గురించి చర్చించడానికి పరిశ్రమ వాటాదారులతో నిమగ్నమై ఉన్నాయి.ఈ ప్రదర్శనలు నెట్‌వర్కింగ్, కొత్త సంబంధాలను ఏర్పరచుకోవడానికి ఉత్ప్రేరకంగా పనిచేశాయి, ఈ ప్రాంతంలో బలమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడంలో అదానీ గ్రూప్ అంకితభావాన్ని నొక్కి చెబుతుంది.ఈ ప్రాపర్టీ షోలలో ఏసీసీ అంబుజా సిమెంట్స్ భాగస్వామ్యం భారతీయ సిమెంట్ పరిశ్రమలో అగ్రగామిగా ఎదగడానికి అదానీ గ్రూప్ వ్యూహాత్మక దృక్పథాన్ని నొక్కి చెబుతుంది,ఈ పెరుగుతున్న డిమాండును తీర్చడానికి వారి గణనీయమైన వనరులు, నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటుంది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సేల్స్ జనరల్ మేనేజర్ నాగ మల్లేశ్వరరావు, ఏపీ ,తెలంగాణ టెక్నికల్ హెడ్ ఏడుకొండలు,ఏరియా సేల్స్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి, టెక్నికల్,మార్కెటింగ్ సిబ్బంది స్థానిక డీలర్స్ పాల్గొన్నారు.

## పెడన నియోజకవర్గంలో జాతీయ బాలికా దినోత్సవ ర్యాలీలు





పెడన,జనవరి 24 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గంలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు పెడన పట్టణంలోనూ మండలంలోనూ పలు గ్రామాలలో సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. అనేక విషయాలపై బాలికలకు అవగాహన కల్పించారు.అంగన్వాడి కేంద్రాలు పాఠశాలలు ఆధ్వర్యంలో చెన్నూరు నందిగామ తోటమూల తదితర ప్రాంతాలలో ర్యాలీలు జరిగాయి. ఉమెన్ సేఫ్టీ యాప్ యొక్క సేవలను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలి మహిళలు చిన్నారుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉమెన్ సేఫ్టీ యాప్ ను మహిళలు అందరూ డౌన్లోడ్ చేసుకోవాలనిపలువురు సూచించారు. ఒంటరిగా ప్రయాణం చేస్తున్నప్పుడు రాత్రి సమయంలో ప్రమాదంలో ఉన్న సమయాల్లో ఫోన్ నందు ఉమెన్ సేఫ్టీ SOS బటన్ ను నొక్కి తక్షణ సహాయం పొందవచ్చని తెలియజేశారు. బాలిక విద్య వల్ల సమాజానికి ప్రయోజనం అని అన్నారు. ప్రీ-రిజిస్టర్డ్ కాంటాక్ట్. అత్యవసర పరిస్థితుల్లో మెసేజ్‌లు లొకేషన్ షేర్ చేసేందుకు కుటుంబ సభ్యులను లేదా స్నేహితులను ముందుగానే జాబితాలో అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా హెల్ప్ లైన్ గోడపత్రికలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అంటించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పార్వతి గీత సుజాత వాణి విజయలక్ష్మి అనురాధ రంగనాయకమ్మ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ

● తిరువూరు నగర పంచాయతీ కమిషనర్



విస్సన్నపేట,జనవరి 24 (వార్తాప్రభ) : తిరువూరు నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డ జననం జరిగి డిశ్చార్జ్ అయ్యేలోపు జనన ధ్రువీకరణ సర్టిఫికెట్ అందించే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సంబంధిత శాఖల అధికారులు సిద్ధం కావాలని తిరువూరు నగర కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులలో జనన మరణాలకు సంబంధించి మూడు రోజులలో నగర పంచాయతీకి సమాచారం ఇవ్వాలని నగర పంచాయతీ పరిధిలోని ప్రజానీకం సంబంధిత అధికారుల ద్వారా జనన మరియు మరణ ధ్రువీకరణ పత్రాలు మూడు రోజుల పరిధిలోనే అందించవలసిందిగా ప్రకటన విడుదల చేశారు.

## కారు టైర్లు దొంగలించే దొంగలు అరెస్ట్

● కార్ టైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులకు చెక్ పెట్టిన కృష్ణాజిల్లా కంకిపాడు పోలీసులు.. ● మొత్తం 11 కార్లకు సంభందించి 44 టైర్లు మరియు వాటికి ఉన్న ఎలైవీల్స్ స్వాదీనం , వీటి విలువ సుమారు 4 లక్షలు.. ● కంకిపాడు సిఐ మురళీ కృష్ణ , ఎస్. ఐ సందీప్ మరియు సిబ్బందిని అభినందించిన గన్నవరం డి. ఎస్. పి సిహెచ్ శ్రీనివాస్ రావు





కంకిపాడు,జనవరి 24 (వార్తాప్రభ) : కార్ టైర్లు దొంగతనాలకు పాల్పడె దొంగలను అరెస్టు చేసి వారి నుంచి 3.5లక్షల విలువచేసే టైర్లు మరియు ఎలైన్ వీల్స్ ని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్టు గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ గత నెలలో కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలో సంతోష్ ట్రూ వేల్యూ లోని కొత్త కార్ల టైర్లు మరియు ఎలా వీల్స్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని వచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి. కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే మురళీకృష్ణ ఆధ్వర్యంలో కంకిపాడు ఎస్. ఐ సందీప్ మరియు వారి సిబ్బంది ఒక టీం గా ఏర్పడి టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ అంశాలను పరిగణలోకి తీసుకొని ది 23 1 2024న సాయంత్రం కంకిపాడు ఫ్లైఓవర్ సమీపంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి దొంగతనం చేసినట్లుగా నిర్ధారించుకొని వారు దొంగలించిన వాటిని వారి వద్ద నుండి 44 టైర్లు మరియు ఎలైన్ వీల్స్ ని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కోర్టుకి తరలిస్తున్నట్లు తెలిపారు. దొంగలించిన ముద్దాయిలు వల్లూరి బాలాజీ చలివేంద్రపాలెం కంకిపాడు మండలం చిల్లిముంత.నరేంద్ర కుమార్ , మురళి నగర్, పెనమలూరు మండలం. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన కంకిపాడు ఎస్ఐ సందీప్ , సిబ్బంది అయిన చంద్ర ,మూర్తి , బాజీ , బాలు , మురార్జీ, రాంబాబు, పిళ్ళై లను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. డిఎస్పి శ్రీనివాసరావు రివార్డులను అందజేశారు.

## జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సంచాలకులుగా - శాంత కుమారి



అమలాపురం,జనవరి 24 (వార్తాప్రభ) : జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులుగా బి.శాంత కుమారి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈమె విజయనగరం జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ సహాయ పథక సంచాలకులుగా పనిచేస్తూ పదోన్నతిపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నియ మింపబడ్డారు.ఈ మేరకు ఆమె కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వారిని మర్యా దపూర్వకంగా కలిశారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



కృత్తివెన్ను,జనవరి 24 (వార్తాప్రభ) : జాతీయ బాలికా దినోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ,హక్కులు ఆరోగ్యం విద్య సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు.అనంతరం ర్యాలీ నిర్వహించి బాలికల హక్కులపై నినాదాలు చేశారు.ఈ కార్య క్రమంలో యేసు బాబు జె రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ, జి రాజ్య లక్ష్మి అంగన్వాడీ వర్కర్లు ఎ.కమల ఆర్. సరోజినీ దేవి,ఎన్. మహాలక్ష్మి,మహిళా కానిస్టేబుల్ జె. విజయలక్ష్మి లక్ష్మీ పురం పి హెచ్ సి సిబ్బంది షహాన శ్రీనివాసరావు ఎ యన్ ఎమ్ సత్యవతి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వీరవల్లి జడ్పీ హైస్కూల్ నందు ఘనంగా జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం...



హనుమాన్ జంక్షన్,జనవరి 24 (వార్తాప్రభ) : బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం... నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ ఎంలు, ఎంఎస్ కేలు ఆధ్వర్యంలో కిషోర వికాసం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిర్మల, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు లింగ వివక్ష రహిత సమ సమాజ స్థాపనకు కృషిచేయాల్సిన అవసరముందన్నారు.. బాల్య వివాహాలు వల్ల ఆడపిల్లలు చిన్న వయస్సులోనే అనే ఆరోగ్య సమస్యల బారిన పడతారని తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని తమ తల్లిదండ్రులకు తెలియజేసి చదువును కొనసాగించాలని తెలిపారు. బాలికా విద్యను ప్రోత్సహించడం ద్వారా వారు అన్ని రంగాల్లోనూ ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశముంటుందన్నారు. అడపిల్లలను సామర్థ్యాలను గుర్తించి, ప్రోత్సహించాలని, సమాన అవకాశాలు పొందడం అడపిల్లల హక్కు అని స్పష్టం చేశారు. ఏదో ఒక రోజుకే పరిమితం కాకుండా రోజువారీ జీవితంలో ప్రతి అడుగులోనూ వారికి చేయూతనందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు రమాదేవి, సుహాసని, ఏఎన్ ఎం నాగమణి ఆశా కార్యకర్తలు రాధిక, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల పట్ల గౌరవం చూపాలి




పోడూరు,జనవరి 24 (వార్తాప్రభ) : ఆడపిల్లల మగపిల్లలతో సమానంగా చూడాలని హెచ్.యం కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోడూరు మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతలగరువులో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు 'ఆడపిల్లనమ్మా నేనాడపిల్లనమ్మ' అనే పాటను పాడివినిపించారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' లో ఒక భాగంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో 2008లో 'జాతీయ బాలికా దినోత్సవం'ని ప్రారంభించడం జరిగిందని, ప్రతీ ఒక్కరూ విజ్ఞత కలిగి ఆడపిల్ల అంటే చిన్నచూపు చూపడం, ఆడపిల్లపై ఆంక్షలు విధించడం వంటివి మాని మగపిల్లలతో సమానంగా చూడాలని అన్నారు

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం



కృత్తివెన్ను,జనవరి 24 (వార్తాప్రభ) : జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా నీలిపూడి హైస్కూలు మరియు సంగమూడి హై స్కూల్ నందు జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి. శ్యామల గౌరి మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలియపరిచారు. హెచ్ఎం ఏ వివిఎన్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుని వారి ప్రోత్సాహంతో బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు చాలామంది చరవాణిలకు ఆకర్షితులై చదువుని అశ్రద్ధ చేస్తున్నారని అలా చేయడం వల్ల భవిష్యత్తులో నష్టపోతారని తెలియజేశారు గ్రామ సర్పంచ్ పాశం కృష్ణ బాలిక దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని బాలికలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ రాజేశ్వరి ఏఎన్ఎం రజిని అంగన్వాడి వర్కర్స్ ఆశలు పాల్గొన్నారు. అనంతరం సైకిల్ ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు సంఘముడి హై స్కూల్ నందు గ్రామ సర్పంచ్, హెచ్ఎం ఎల్ .పద్మజారాణి మాజీ హెచ్ఎం . వై .పద్మజారాణి ఏఎన్ఎం కామేశ్వరి ఎమ్మెస్ కె. దుర్గాభవాని అంగన్వాడీ టీచర్స్, కిషోర్ బాలికలు కార్యక్రమము నందు పాల్గొన్నారు. సైకిల్ ర్యాలీని నిర్వహించి జాతీయ బాలికా దినోత్సవం ప్రాముఖ్యతను చాటి చెప్పారు

# అణగారిన వర్గాల దైవం కర్పూరి ఠాకూర్

● గుడివాడలో ఘనంగా కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు..



**గుడివాడ,జనవరి 24 (వార్తాప్రభ)** : జననాయక్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న కర్పూరి ఠాకూర్ బలహీనవర్గాల అభివృద్ధికి విశేష కృషి చేసారని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోదరుడు నాని, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బంటుమిల్లి రోడ్డులోని నాగన్న సత్రం కళ్యాణ మండపంలో శ్రీ సాయి నాయీ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర నాయకుడు దేవరపల్లి కోటి ఆధ్వర్యంలో భారతరత్న కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటం వద్ద వెనిగండ్ల నాని, సత్యసాయి లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ఠాకూర్ జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఓబీసీల అభ్యున్నతి కోసం కర్పూరి ఠాకూర్ విశేషమైన సేవలు అందించారనీ కొనియాడారు. పార్టీలకు అతీతంగా జన నాయకుడిగా కర్పూరి ఠాకూర్ పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు వడ్డాది ప్రసాద్, మాతాజీ, అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనకళ్ళ ట్రస్టుచే నేత్ర సేకరణ



**గుడివాడ,జనవరి 24 (వార్తాప్రభ)** : గుడివాడ –సత్యనారాయణపురం కు చెందిన వల్లూరి హైమావతి (68) శుక్రవారం ఉదయం కన్ను మూసింది. కుటుంబ సభ్యుల సమ్మతితో కొనకళ్ళ సీతయ్య ఆధ్వర్యంలో విజయవాడ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సాంకేతిక సహకారంతో నేత్రాల సేకరణ జరిగింది. టెక్నిషియన్ సాయి నేత్రాలను సేకరించారు. హైమావతి కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ నేత్రదానాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలనీ కోరారు.

# గత పాలకులు గుడివాడలో రెండు లక్షల టన్నుల చెత్తని వదిలి వెళ్లారు..

● స్వచ్ఛ గుడివాడ కు అన్ని రకాలుగా సహకారం అందిస్తాం.. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్..





**గుడివాడ,జనవరి 24 (వార్తాప్రభ)** : పట్టణం లోని ప్రతి ఇంటి నుంచి వందశాతం చెత్తని సేకరించే కార్యక్రమం మరలా పూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తామని, తడి చెత్తని, పొడి చెత్తని వేరు చేసేలా నగర ప్రజలకి అవగాహన కల్పిస్తామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. స్థానిక ఎంఎల్ఏ వెనిగండ్ల రాము అభ్యర్థన మేరకు శుక్రవారం గుడివాడ లో పర్యటించిన పట్టాభిరామ్ ఎమ్మెల్యే రాముతో కలిసి అక్కడి మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో గుడివాడ లోని సమస్యలు అలాగే పురపాలక సంఘానికి కావలసిన వనరులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పట్టాభిరామ్ కి వినతి పత్రం అందచేసారు. అనంతరం పట్టాభిరామ్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు దిశా నిర్దేశం మేరకు గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వదిలి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తని క్లియర్ చేసే పనిని ప్రధాన కార్యాచరణ గా పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని ఇప్పటికే 50 శాతంకి పైగా చెత్తని క్లియర్ చేశామని అలాగే గుడివాడ లో కూడా రెండు లక్షల టన్నుల చెత్తని వదిలి వెళ్లారని అందులో 50 వేల టన్నులు చెత్త క్లియర్ చేశామని మిగతా పేరుకుపోయిన చెత్తని మేము పెట్టుకున్న టార్గెట్ ప్రకారం అక్టోబర్ 2 గాంధీ జయంతి స్వచ్ఛ దివస్ నాటికి పూర్తిగా నిర్మూలించే చర్యలకు శ్రీకారం చుట్టామని పట్టాభిరామ్ స్పష్టం చేసారు. దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా ప్రతి నెల మూడవ శనివారం రోజున స్వచ్ఛాంధ్ర దినోత్సవం గా ప్రకటించి ఆ రోజున కొన్ని వినూత్న కార్యక్రమాలకి శ్రీకారం చుడుతున్నామని అందులో భాగంగానే ఈ నెల మూడవ శనివారం రోజున కడప జిల్లా మైదుకూరు లో స్వచ్ఛాంధ్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించామని పట్టాభిరామ్ తెలిపారు. గుడివాడ పేరు చెప్తే కేసినో గుర్తు వచ్చేలా చేసి అభివృద్ధి మాత్రం గాలికి వదిలేశారని పట్టాభిరామ్ మండిపడ్డారు. నగరంలో చాలా చోట్ల చెత్తతో డ్రైనేజీలు పూడిపోయాయని, డంపింగ్ వెహికల్స్ లేవని, చెత్త తరలింపు వాహనాలు లేవని అలాగే ఇంటింటికి తిరిగి చెత్తని సేకరించే 31 వాహనాలు ఆగిపోయాయని వీటన్నిటిని తిరిగి గాడిలో పెట్టి గుడివాడని స్వచ్ఛ నగరంగా మార్చే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పట్టాభిరామ్ స్పష్టం చేసారు. రోజుకి వెయ్యి టన్నులు ప్రాసెస్ చేసి విద్యుత్ ని ఉత్పత్తి చేసే రెండు వేస్ట్ ఎనర్జి ప్లాంట్స్ లలో ఒకటి వైజాగ్ లో ఉంటె రెండోది వైజాగ్ నగరం లో ఉందని పట్టాభిరామ్ తెలిపారు. గుడివాడ నుంచి ఒక రోజుకి వస్తున్న 61 టన్నుల చెత్తని ఇక నుంచి డంపింగ్ యార్డ్ కి కాకుండా డైరెక్ట్ గా గుంటూరు నగరం లో ఉన్న వేస్ట్ ఎనర్జి ప్లాంట్ కి తరలించేలా రూట్ మ్యాప్ సిద్ధం చేస్తామని పట్టాభిరామ్ తెలిపారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కి సంబంధించి ఇప్పటికే రెడీ గా 5 ఎంఎల్డి ఎస్టిపిని వాడుకలోకి తీసుకొస్తామని దానితో పాటు 6 ఎంఎల్డి ఎస్టిపి ని కూడా ఏర్పాటు చేసి డ్రైన్ వాటర్ ని శుద్ధి చేస్తామని పట్టాభిరామ్ తెలిపారు. ఇక నుంచి చెత్త ని తరలించే అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టంని ఏర్పాటు చేసి, అతి త్వరలో విజయవాడలో ఏర్పాటు చేయబోతున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అంతా మానిటర్ చేస్తామని పట్టాభిరామ్ తెలిపారు. తడి చెత్త నుంచి వర్మికంపోస్ట్ ని తయారు చేసి మార్క్ ఫెడ్ ద్వారా రైతులకి అందిస్తామని అలాగే పబ్లిక్ టాయిలెట్స్ మీద ప్రజలకున్న చెడు అభిప్రాయం పోగొట్టే విధంగా మోడరన్ టాయిలెట్స్ అందుబాటు లోకి తీసుకొస్తామని పట్టాభిరామ్ తెలిపారు. అనంతరం గుడివాడలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించి యార్డు విస్తీర్ణం చెత్త నిల్వల వివరాలని పట్టాభిరామ్ అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు సహకరించాలని ఎం ఎల్ ఏ వెనిగండ్ల రాము కోరినట్టుగానే స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి ఏమి ఇవ్వగలమో ఎంత సహకారం అందించగాలమో అంతా అందిస్తామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ హామీ ఇచ్చారు. పట్టాభిరామ్ పర్యటనలో గుడివాడ మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సీనియర్ ఫైనాన్స్ మేనేజర్ విజయ్ ప్రసాద్, మున్సిపల్ ఎం.ఈ వరప్రసాద్, టిపిఓ ఏసుబాబు, ఏవో నాయుడు, టిడిపి నాయకులు పెద్దు శ్రీకాంత్, చేకూరు జగన్మోహన రావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 'నేతాజీ'కి ఘన నివాళి..



**గుడివాడ,జనవరి 24 (వార్తాప్రభ)** : దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే విప్లవ మార్గంలో, సాహసంతో పోరాడిన యోధుడు సుభాష్ చంద్రబోసని పులువురు వక్తలు నివాళులర్పించారు. స్థానిక సీఐటీయు కార్యాలయం లో, సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన నేతాజీ 129వ జయంతి సభలో ఏఎన్నార్ కళాశాల విశ్రాంత చరిత్ర విభాగాధిపతి కోగంటి గాంధీ బాబు ప్రసంగిస్తూ, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీకృషి మరువ రానిదన్నారు. ఈకార్యక్రమానికి సాహితీ స్రవంతి అధ్యక్షులు సురేంద్ర అధ్యక్షత వహించారు. వై.కోటేశ్వరరావు, ఎ.వేంకటేశ్వరరావు, ఎ.గోవర్ధనాచార్యులు, వి.కృష్ణకిషోర్, సిహెచ్.రూప, కె.సురేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ..



**గుడివాడ,జనవరి 24 (వార్తాప్రభ)** :ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో ది. 19.1.25న స్థానిక సంఘం స్కూల్ లో జరిగిన మెగా మెడికల్ క్యాంపు లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా 60 మందికి కళ్లజోళ్ళు అవసరమైన వారికి శుక్రవారం ఆదే సంఘం స్కూల్ లోనే అందచేసిన కృష్ణ జిల్లా 204 వాకర్స్ ఎలక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, పూర్వ గవర్నర్ బొగ్గవరపు తిరపతయ్య, అధ్యక్షులు కోన రామారావు, కోశాధికారి చింత రామకృష్ణ, బొప్పన కుటుంబ రావు, లింగం చిట్టి బాబు, స్కూల్ హెచ్.ఎం తదితరులు పాల్గొన్నారు. కళ్ల జోళ్ళు అందుకున్న వారందరు క్లబ్ నాయకులకు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేసారు.

# జనసేన శాశ్వత ఎన్నికల గుర్తుగా గాజు గ్లాసు ఖరారు పట్ల హర్షం

● కోడూరులో జనసైనికుల సంబరాలు..



**కోడూరు,జనవరి 24 (వార్తాప్రభ)** : జనసేన పార్టీ శాశ్వత ఎన్నికల గుర్తుగా గాజు గ్లాసు గుర్తుకు ఎన్నికల సంఘం గుర్తింపు ఇవ్వటం హర్షణీయమని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. జనసేన పార్టీకి శాశ్వత ఎన్నికల గుర్తుగా గాజు గ్లాస్ గుర్తు ఖరారైన సందర్భంగా శుక్రవారం సాయంత్రం కోడూరు బొమ్మల సెంటరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో గెలిచి సామాన్య ప్రజల గుర్తింపు పొందిన జనసేన పార్టీకి ఎన్నికల సంఘం గాజు గ్లాస్ గుర్తు ఖరారు చేయటం పార్టీకి ప్రజల్లో ఉన్న నమ్మకానికి, రాష్ట్ర రాజకీయాల్లో జనసేన గణనీయమైన పాత్ర పోషిస్తోందనేందుకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, నియోజకవర్గ సీనియర్ నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, ఎంపీటీసీ లంకె భాస్కరరావు, మండల పార్టీ నాయకులు ఉల్లి శేషగిరిరావు, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, పార్టీ నాయకులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, యర్రంశెట్టి దామోదర్, గుడిసేవ సూర్యనారాయణ, కొల్లి చినబాబు, ముద్దినేని చంద్రరావు, దామెర్ల నారాయణ, కాగిత రామారావు, కడవకొల్లు శ్రీను, కోట సుబ్బారావు, పూషడపు భాను, కడవకొల్లు రంగా, పూతబోయిన లక్ష్మణ, అప్పికట్ల వినోద్, వడ్డే బుజ్జి, బడే వెంకటేశ్వరరావు, సనకా జగన్, పెద్దసంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్లను అభినందించిన గ్రంథాలయ ఉద్యోగుల సంఘం



**గుడివాడ,జనవరి 24 (వార్తాప్రభ)** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా నియమితులైన గోనుగుంట్ల కోటేశ్వరరావును శుక్రవారం ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, గుడివాడ షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణిశాఖా గ్రంథాలయం గ్రేడ్ 1 గ్రంథా పాలకులు బీరం వెంకటరమణ ఆధ్వర్యాన మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో కలసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ త్వరలోనే అన్ని గ్రంథాలయాలను సందర్శిస్తానని ప్రభుత్వంతో చర్చించి వాటి అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా రమణ ఆధ్వర్యాన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కళ్ళేపల్లి మధుసూధనరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఐవివి రామారావు, ప్రధాన కార్యదర్శి కె. రాంబాబు, కోశాధికారి రవికుమార్, స్టేట్ డెలిగేట్ కె.నాగరాజు, మహిళా అధ్యక్షురాలు బి.రమణి, వైస్ ప్రెసిడెంట్లు సంపత్కుమార్, షేక్ మస్తాన్ వలీ, ఎం. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి డి. నాగేశ్వరరావు, వేముల విజయకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రమేష్, సయ్యద్ అహ్మద్, జె.శ్రీలత, మహిళా కార్యదర్శులు వై. ధనలక్ష్మీ, జి.కృష్ణకుమారి, కార్యవర్గ సభ్యులు డి.సుబ్రహ్మణ్యం, ఐ.చంద్రశేఖర్, యు.శివకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బీరం రమణ మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాల అంశాన్ని ఆయనకు తెలియజేయడంతో పాటు ఖాళీగా ఉన్న సిబ్బందిని బర్తీ చేసి గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత తీర్చాలన్నారు. దీనిపై ఆయన కూలంకుషంగా ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేస్తామన్నారు.

# రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు సర్వం సిద్ధం



**విస్సన్నపేట,జనవరి 24 (వార్తాప్రభ)** : స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో 15 లక్షల వ్యయంతో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి క్రీడాకారులకు అనుకూలంగా ఒకేసారి అన్ని రకాల ఆడేందుకు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుడ్డయ్య) చేయూతతో సర్వాంగ సుందరంగా రంగం సిద్ధమైంది.కబడ్డీ, కోకో, 500 , వెయ్యి మీటర్లు రన్నింగ్, త్రో బాల్ ,వాలీబాల్ ,షటిల్, క్రికెట్ మొదలైన కోర్టులను పక్కా కొలతలతో అందించారు.జాతీయ బ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా ఒకవైపు నర్సాపురం గ్రామానికి పెద్ద దిక్కుగా ఒకవైపు ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ సహాయ సహకారాలందిస్తూ కులమత రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తున్న బుడ్డయ్య మహా దొడ్డయ్యగా పేరు తెచ్చుకున్నారు . ప్రజల చేత ప్రజల కొరకు గొట్టేటి కి రాష్ట్రస్థాయి అత్యున్నత నామినేటెడ్ పదవి ఆయన మరపురాని మధురమైన మరువలేని మహోన్నత సేవలకు గుర్తింపుగా వస్తుందని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు .

# నేడు జాతీయ ఓటరు దినోత్సవం



**పెడన,జనవరి 24 (వార్తాప్రభ)** : పట్టణంలోని బట్ట జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి రైల్వే గేట్ వరకు తిరిగి హైస్కూల్ కు చేరుకొని జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి తాసిల్దార్ అనిల్ కుమార్ శుక్రవారం ప్రకటన తెలిపారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సీనియర్ ఓటర్లను సన్మానించడం జరుగుతుందన్నారు కావున పట్టణంలోని బిఎల్వోలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు

# జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు మరియు ర్యాలీ



**తిరుపతి,జనవరి 24 (వార్తాప్రభ)** : జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భముగా, పూతలపట్టు మండలం, గల్లా ఫుడ్స్ కంపెనీ వారిచే జాతీయ వారోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడిగా మంగల్ ఇండస్ట్రీస్, అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, గల్లా ఫుడ్స్ సంస్థ పూతలపట్టు పోలీస్ వారి సహకారంతో పూతలపట్టు సిక్స్ లైన్ రహదారి నుంచి గల్లా ఫుడ్స్ ప్రాంగణం వరకు భద్రత ప్రమాణాలను ప్రజలకు మరియు వ్యక్తిగతంగా అవగాహన పెంపొందించుకుంటూ రోడ్ సేఫ్టీ ర్యాలీ ద్వారా గల్లా ఫుడ్స్ ప్రాంగణం నందు సదస్సు ప్రదేశానికి చేరుకుని ఈ భద్రత వారోత్సవాలని దిగ్విజయంగా నిర్వహించడం జరిగినది. ఈ రహదారి భద్రత వారోత్సవాల క్యాంపెయిన్ తర్వాత ప్రాంగణంలో సదస్సు నిర్వహించి భద్రత ప్రమాణాల గురించి 10 గోల్డెన్ సేఫ్టీ రూల్స్ గురించి కులంకషంగా చర్చించుకుని ముఖ్య అతిథులు పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ , గల్లా ఫుడ్స్ బిజినెస్ హెడ్ శ్రీరామ్, అమరారాజ సస్టైనబిలిటీ హెడ్ ప్రశాంత్ తివారి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ డీన్ రవికుమార్ గారు పలు సూచనలు తెలియజేసి సహ ఉద్యోగుల భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం జరిగినది, ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంస పత్రాన్ని అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగినది.





అఖిల భారత తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులైన చింతల రవీందర్ నాథ్ యాదవ్ ను మెదక్ జిల్లా ఉమ్మడి అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల మల్లేష్ యాదవ్, శ్రీ హరి యాదవ్ ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిళ్ళ ఐలయ్య యాదవ్, నారాయణఖేడ్ అసెంబ్లీ నరసింహ యాదవ్, విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నా చిత్రం

–హైదరాబాద్,జనవరి 24 (వార్తాప్రభ) :

# రుయా వైద్యులు రక్తదానం






**తిరుపతి,జనవరి 24 (వార్తాప్రభ)** : రుయా ఆస్పత్రి రక్త నిధి శిబిరంలో నేషనల్ మెడికో ఆర్గనైజేషన్, ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి యూనిట్ డాక్టర్ రవిశంకర్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా రుయా ఆసుపత్రి లో పేద రోగుల కొరకు ఆపరేషన్ సమయాలలో రోగులకు రక్తం అవసరం అవుతుంది. కనుక అలాంటి సమయాలలో పేద రోగులకు రక్తం అందించడం ఎంతైనా అవసరం ఉంటుందని, గురువారము నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా దాదాపు 30 మంది వైద్యులు,యు జి,పీజీ వైద్య విద్యార్థులు రక్త దానం చేయడం జరిగినది.వీరు పేదల కొరకు ఎప్పుడైనా రక్తం అందించడానికి అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా రక్త దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ రోజారమణి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హరిబాబుయాదవ్, రుయా ఆస్పత్రి ఏ.ఆర్.ఎం.ఓ. డాక్టర్ హరికృష్ణ, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ పరమేశ్వర్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర, బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డాక్టర్ హరిత, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188